

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

శనివారం 21-02-2026 పేజీలు: 17


# పగడపు దిబ్బలపై పాలకుల పగ




● సముద్ర పర్యావరణాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు ● సంపద సృష్టి కోసం సాగరతీరంలో పర్యాటక ప్రాజెక్టులు ● పదేళ్లపాటు సంరక్షిస్తే సముద్ర తీర సంరక్షణ ● తిమ్మాపురం నుంచి మంగమారిపేట వరకు విస్తరించిన కోరల్ రీఫ్స్

## ఏయూ శతాబ్ది ఉత్సవానికి సుందర్ పిచ్చయ్ ను ఆహ్వానిద్దాం




- అసెంబ్లీలో మాట్లాడుతున్న భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు

## నగరంలో సెక్షన్ 30 అమలు..

- శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు


2వ పేజీలో


## న్యూఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో ఏపీఈపీడీసీఎల్ జిఐఎస్ మ్యాపింగ్




వార్త మెయిన్ 6వ పేజీ


# జీవీఎంసీలో చక్రం తిప్పుతున్న సర్వేయర్లు




- ఇకమీదట ఎస్టేట్ అధికారి అధికారం కూడా సర్వేయర్లకే - జీవీఎంసీ లో టౌన్ సర్వేయర్లకు భలే గిరాకీ - సర్వే సర్టిఫికెట్లు, ప్లాన్ ఫైల్స్ , విఎల్ టి ఫైల్స్ అన్ని వారికే... - ప్రతి పనికి ఓ రేటు... లబోదిబోమంటున్న దరఖాస్తుదారులు..

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీలో ఏ పని చేయాలన్నా చెయ్యి తడపాల్సిందే... అందులోనూ భూ సంబందిత కలిగిన సర్వే విభాగంలో ముడుపుల డిమాండ్ మరింత అధికమైందనీ పలువురు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న 10 జోన్లు కి టౌన్ సర్వేర్లు ఉన్నది ఐదుగురే. జోన్ 1 భీమిలి జోన్ సర్వేయర్ సూర్యనారాయణ కు ఈస్ట్ జోన్ 3 కి ప్రస్తుతం గత నాలుగు నెలలుగా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మధురవాడ జోన్ 2కు ప్రభాకర్ పనిచేస్తుండగా , సౌత్ జోన్ 4 లో టౌన్ సర్వేర్ గా పని చేస్తున్న బాలకృష్ణ కు గాజువాక జోన్, అనకాపల్లి జోన్ ఇటీవల ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. గాజువాక జోన్ , అనకాపల్లి జోన్ లో టౌన్ సర్వేయర్ గా విధులు నిర్వహించిన జగదీష్ ను ప్రభుత్వం సర్వీస్ నుంచి ఇటీవల 15 రోజుల క్రితం తొలగించింది. ఈయన గతంలో సింహాచలం దేవస్థానం భూ సమస్యలు అడ్డగోలుగా సర్వే రిపోర్ట్ లు ఇచ్చిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఇక బాలకృష్ణ పై కూడా ఏసిబి ట్రాప్ కేసు నడుస్తుంది. పశ్చిమ , ఉత్తర జోన్లుగా విడిపోయిన జోన్ 5కు డిప్యూటీ సర్వేయర్ లీలకు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఇక పెందుర్తి జోన్ 8కు కుమారస్వామి కొనసాగుతున్నారు. ప్రస్తుతం నగరంలో ఎలాంటి క్రయవిక్రయాలు జరగాలన్న సర్వే సర్టిఫికెట్ తప్పనిసరి కావడంతో దరఖాస్తుదారులు సర్వే సర్టిఫికెట్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అలాగే అనధికార లేఔట్లలో , అభ్యంతరకర స్థలాల్లో భవన నిర్మాణాలు అనుమతులకు దరఖాస్తు చేసుకుంటే సర్వే రిమార్క్స్ తప్పనిసరి కావడంతో, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు ఆయా జోన్ల టౌన్ సర్వేయర్ల రిమార్క్స్ కోసం ఫైల్స్ వారికి పంపుతున్నారు. ఇక విఎల్ టి పన్ను వేయాలంటే రెవెన్యూ అధికారులు కూడా సర్వేర్ రిమార్క్స్ వచ్చాకే ఖాళీ స్థలం పన్ను వేస్తున్నారు. గత కొంతకాలంగా సర్వేర్లు పంపిన దరఖాస్తులను ఎస్టేట్ అధికారి ధ్రువీకరణ చేసి సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారు.

# పగడపు దిబ్బలపై పాలకుల పగ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తీరంలో ఎక్కడా లేని విభిన్న పగడపు దిబ్బలకు చిరునామాగా ఉన్న విశాఖ తీరంలో విధ్వంసకాండకు కుట్రలు జరుగుతున్నాయి. పర్యాటక ప్రాజెక్టుల పేరుతో పర్యావరణంపై వేటు వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు పలు సంస్థలు సముద్ర గర్భంలో పగడపు దీవుల్ని కాపాడుకుంటూ వస్తున్నాయి. మరో పదేళ్ల పాటు వాటిని సంరక్షిస్తే.. మరింత విస్తరించి.. సాగరతీర స్వచ్ఛతతో పాటు.. కోతకు గురయ్యే ప్రమాదం నుంచి కాపాడవచ్చు. కానీ.. ఇవేమీ పట్టనట్లుగా మంగమారిపేట తీరంలో వాటర్‌స్పోర్ట్స్‌కు అడుగులు పడుతున్నాయి. దీంతో పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోస్తా తీరంలో పగడపు దిబ్బలు అస్సలుండవు అని గతంలో అనేక సర్వేలు చెప్పాయి. కానీ.. ఇటీవల జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జెడ్ఎస్ఐ) పరిశోధనలు ఈ మాట తప్పని నిరూపించాయి. విశాఖ సాగరతీరంలో విభిన్న రకాల కోరల్స్(పగడపు దిబ్బలు) ఉన్నట్లు గుర్తించారు. మంగమారిపేట ప్రాంతంలో సాగరగర్భంలో విభిన్న పగడపు దిబ్బలున్నట్లు అన్వేషణలో తేలింది. దీంతో పలు స్వచ్ఛంద సంస్థలు తిమ్మాపురం, రుషికొండ, మంగమారిపేట, మొదలైన ప్రాంతాల్లో నిరంతరం సాగరగర్భ స్వచ్ఛత కోసం ఈ సంస్థ ఏళ్ల తరబడి శ్రమిస్తున్నాయి. సముద్రపు లోతుల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల్ని ఇప్పటి వరకూ 2 లక్షల 60 వేల కిలోల వరకు తొలగించాయి. అక్కడ ఉన్న పగడపు దిబ్బల్ని సంరక్షిస్తూ.. వాటి వృద్ధి కోసం స్కూబాడైవర్లతో కలిసి నిరంతరం కృషి చేయడంతో.. మంగమారిపేట, తిమ్మాపురం ప్రాంతాల్లో ఇవి విస్తరించాయి. స్కెలరాక్టినియా కోరల్స్, పవోనాఎస్పీ, లిథోపిలాన్ ఎస్పీ, మోంటీపోరా ఎస్పీ, పోరిటెస్ ఎస్పీ, హెక్సాకోరిలియా, ఆక్టోకోరలియా, డిస్కోసోమా, లోబాక్టిస్ వంటి అరుదైన పగడపు దిబ్బలు విస్తారంగా ఉన్నాయి.

**– జీవవైవిధ్యానికి ప్రతిరూపాలు పగడపుదిబ్బలు..**

ఈ కోరల్స్ ద్వారా సముద్ర జీవజాలాన్ని సంరక్షించుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సముద్ర గర్భంలో పర్యావరణ పరిరక్షణ వ్యవస్థలుగా పగడపు దిబ్బల్ని పిలుస్తారు. పగడాల ద్వారా స్రవించే కాల్షియం కార్బోనేట్ నిర్మాణాల ఇవి ఏర్పడతాయి. ఇవి కొన్ని పోషకాలను కలిగి ఉంటాయి. పగడపు దిబ్బలు సముద్రగర్భంలో అత్యంత వైవిధ్యమైన పర్యావరణ వ్యవస్థలను ఏర్పరుస్తాయి. ఇవి ఉంటే.. సముద్ర జీవరాశులు ఎక్కువగా



పెరిగేందుకు ఉపయోగపడతాయి. సముద్రంలోని చేపలతో పాటు 25 శాతం జీవులకు సముద్ర వర్షారణ్యాలు అని పిలిచే పగడపు దిబ్బలే ఆవాసాలు. రంగురంగుల చేపల నుంచి గంభీరమైన సముద్ర తాబేళ్ల వరకు లెక్కలేనన్ని జాతులకు కీలకమైన ఆశ్రయం, సంతానోత్పత్తి ప్రదేశాలుగా మారి ఆహార వనరులను అందిస్తాయి. చేపలు, మొలస్కా, జీవజాతులు, క్రస్టేసియన్లు, స్పాంజ్‌లు మొదలైన సముద్ర జాతుల ఉత్పత్తి పెరిగేందుకు అనువైన వాతావరణాన్ని అందిస్తాయి.

**– పర్యాటక ప్రాజెక్టుల పేరుతో..**

తీరప్రాంత నిర్మాణాలు పెరగడం... ఉష్ణోగ్రతలు పెరగడం కారణంగా.. 33 శాతం పగడాలు ఇప్పుడు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి. వాతావరణ మార్పులు, విధ్వంసక మానవ పద్ధతుల కారణంగా వీటి మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. ఇలాంటి అరుదైన ప్రాంతంపై కొంత మంది నేతల కళ్లు పడ్డాయి. సంపద సృష్టి పేరుతో ఆక్వా స్పోర్ట్స్‌ని తిమ్మాపురం నుంచి మంగమారిపేట వరకూ అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నారు. వాస్తవానికి ఈ ప్రాంతం వాటర్‌స్పోర్ట్స్‌కు అనువు కాకపోయినా.. కేవలం కొన్ని సంస్థలకు ఆ ప్రాంతం భూముల్ని కట్టబెట్టేందుటు పర్యాటక శాఖ పన్నాగం పన్నింది. టూరిజం మంత్రి అండదండలున్న ఓ సంస్థ కోసం.. పగడపు దిబ్బల విధ్వంసానికి పూనుకుంటోంది. ఈ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ వద్దనీ.. వేరే ప్రాంతానికి తరలించాలంటూ పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

## జీవీఎంసీలో చక్రం తిప్పుతున్న సర్వేయర్లు

తాజాగా కమిషనర్ ఓమెమో ఉత్తర్వుల్లో ఇకపై జోన్ లో సర్వేయర్లు ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. దీంతో ఎస్టేట్ అధికారికి అధికారాలు కోత విధించడంతో సర్వేర్లు రెచ్చిపోతారని ప్రచారం మొదలైంది. ప్రతి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు సర్వేర్ల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కావడంతో సర్వేర్లకు భలే డిమాండ్ పెరిగింది. సాయంత్రమైతే జోనల్ కార్యాలయాల్లో సర్వే సర్టిఫికెట్ల కోసం అనేకమంది నిరీక్షిస్తూ వారి అనుచరులకు ముడుపులు చెల్లించుకోవలసి వస్తుందని అనేకమంది దరఖాస్తుదారులు వాపోతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి సర్వే కి సంబంధించిన రిపోర్టు తో పాటు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలంటే ఎస్టేట్ అధికారి ద్వారా వచ్చేవి. ఆయన ఇతర శాఖ నుంచి డిప్యూటేషన్ పై రావడంతో కాస్త పారదర్శకంగా జరిగినప్పటికీ దానిని మళ్లీ సర్వేర్లకే సర్వ అధికారాలు కట్టబెట్టేలా ఇటీవల నూతన మెమో ఆదేశాలు తయారు చేయడం పై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఇప్పటికే జీవీఎంసీలో జోన్ల విస్తరణ పెరగడంతో అందర్నీ నియంత్రణ చేయడం మరింత కష్టతరంగా మారుతుందని, ఎస్టేట్, సర్వే విభాగంలో పారదర్శకత లోపిస్తుందని అనేకమంది అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంతో ముడిపడి ఉన్న ఎస్టేట్ విభాగం లో సర్వేర్ల పాత్ర కీలకం కావడంతో క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యల పరిష్కారంలో , యాజమాన్య హక్కు నిర్ధారించడంలో భారీగానే ముడుపులు తీసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహారాలు చేస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సర్వేర్ల పాత్ర పై జీవీఎంసీ కమిషనర్ దృష్టి చారించాలని లేదంటే సామాన్య దరఖాస్తుదారులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదని అనేకమంది అభిప్రాయపడుతున్నారు.

## ఏయూ శతాబ్ది ఉత్సవానికి సుందర్ పిచ్చయ్‌ను ఆహ్వానిద్దాం

**– ప్రభుత్వానికి ప్రతిపాదించిన గంటా**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** ఏప్రిల్ 26 న జరగనున్న ఆంధ్రా యూనివర్సిటీ సెంటినరీ సెలబ్రేషన్స్ కు గూగుల్ సీఈఓ సుందర్ పిచ్చయ్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతూ వైజాగ్ అంటే గూగుల్.. గూగుల్ అంటే వైజాగ్.. అనేలా ప్రపంచ పటంలో గుర్తింపు వచ్చిందన్నారు. వందేళ్ల చారిత్రక ఘట్టానికి సుందర్ పిచ్చయ్ హాజరు మరింత వన్నె తెస్తుందని చెప్పారు. ఏఐకు సంబంధించి పరస్పర సహకారం కోసం ఆంధ్రా యూనివర్సిటీ, గూగుల్ మధ్య ఎంఓయు జరిగితే విద్యారంగానికి ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. సుందర్ పిచ్చయ్ రెండు, మూడు సందర్భాల్లో వైజాగ్ గురించి ఆప్యాయంగా మాట్లాడడం జరిగిందని.. భవిష్యత్ లో వైజాగ్ ఏఐ హబ్ కానుందని గురువారం ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో ఉద్ఘాటించారని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో అనేక రంగాల్లో ప్రముఖులుగా స్థిరపడ్డారన్నారు. గతంలో తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గ్రంధి మల్లికార్జునరావు (జీఎంఆర్) చైర్మన్ గా, ప్రస్తుత ఒడిషా గవర్నర్ కంభంపాటి హరిబాబు కార్యదర్శిగా ఎ.ఎ.ఎ. పేరుతో ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఏర్పాటు చేసి.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుల్ని భాగస్వామ్యం చేశామని వివరించారు. అసోసియేషన్ కార్యక్రమాలకు రతన్ టాటా, ఇన్ఫోసిస్ సుధామూర్తి తదితరులు హాజరయ్యారన్నారు. వందేళ్ల పండుగ గుర్తుండేలా ఆంధ్రా యూనివర్సిటీకి వంద కోట్ల నిధులు కేటాయించి ఐకానిక్ భవనాన్ని నిర్మించడం లేదా రీసెర్చ్ కోసం ఆ నిధులను కేటాయించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లతో మాట్లాడి ఆంధ్రా యూనివర్సిటీ సెంటినరీ సెలబ్రేషన్స్ ను మరపురాని జ్ఞాపకంలా నిర్వహించాలని అన్నారు.

## నగరంలో సెక్షన్ 30 అమలు..

**– శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

నగరంలోని శాంతి భద్రతలను కాపాడేందుకు ఈస్ట్ ఏసీపీ లక్ష్మణ్ మూర్తి సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆందోళనలు, అత్యంత ప్రాముఖ్య వ్యక్తుల పర్యటనలు, ఇతర నిరసన కార్యక్రమాల నేపథ్యంలో ఎటువంటి అశాంతి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిషేధిత ప్రాంతాల వివరాలు క్రింది పోలీసు స్టేషన్ల పరిధిలోని ముఖ్య ప్రాంతాలు నిషేధిత ప్రాంతాలుగా ప్రకటించారు. రెండవ పట్టణం ఎం.ఆర్.పేట మూడవ పట్టణం నాలుగవ పట్టణం ప్రాంతాల్లో సెక్షన్ 30 అమలలో ఉంటుందని తెలిపారు.అలాగే ముఖ్య ప్రదేశాలు: కలెక్టరేట్ కార్యాలయం జిల్లా పరిషత్ కార్యాలయం మహానగర పాలక సంస్థ కార్యాలయం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సముదాయం రైల్వే నిలయం ఆంధ్ర యూనివర్సిటీ పరిసర ప్రాంతాలు జగదాంబ కూడలి అంబేద్కర్ విగ్రహం ప్రాంతం సిరిపురం బీచ్ రోడ్ పరిసరాలు సభలు, ఊరేగింపులకు ముందస్తు అనుమతి తప్పనిసరి ౖపై పేర్కొన్న ప్రాంతాల్లో ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా ఎలాంటి ఊరేగింపులు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా గుంపులుగా కూడికలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. కార్యక్రమాలు నిర్వహించదలచిన వారు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. అమలులో గడువు ఈ నిషేధాజ్ఞలు ఫిబ్రవరి 20, 2026 అర్ధరాత్రి నుండి అమల్లోకి వచ్చాయి. ఫిబ్రవరి 28, 2026 అర్ధరాత్రి వరకు అమల్లో ఉంటాయి. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## విశాఖలో ఏపీఎస్ఆర్టీసీ బస్సు స్టేషన్ల ఆధునీకరణపై సమీక్ష సమావేశం



**విశాఖసిటీ, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. విశాఖపట్నం జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీ బి. అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, విజయవాడ (ఎస్ పి ఏ ) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భగవత్ జయేష్ కుమార్ మహేష్ కుమార్ మరియు వారి నలుగురు అసోసియేట్ సభ్యులు “రద్దీ మరియు ప్రజా రవాణా (అర్బన్ మొబిలిటీ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్)” ప్రాజెక్టు కింద దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని బస్సు డిపోలు, బస్సు స్టేషన్లపై నిర్వహించిన అధ్యయనానికి సంబంధించిన ముసాయిదా నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పనిచేస్తున్న (ఎస్ పి ఏ ) ప్రతినిధులు విశాఖపట్నం జిల్లాలోని అన్ని బస్సు స్టేషన్లు, డిపోలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఆధునీకరించి, దేశంలోనే ఆదర్శంగా నిలిపే విధంగా చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ప్రయాణికులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, ట్రాఫిక్ సమస్యలను తగ్గించే చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జి. సత్యనారాయణ, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ గంగాధరరావు, అకౌంట్స్ ఆఫీసర్ వి. వంశీ మోహిని, వాల్తేర్ డిపో మేనేజర్ కె. సుధాకరరావు, మద్దిలపాలెం డిపో మేనేజర్ టి.యు.యం. రెడ్డి, విశాఖపట్నం డిపో మేనేజర్ ఎ. మణి మాధురి, ట్రాఫిక్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా

### - న్యాయ అవగాహన సదస్సు నిర్వహణ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, విశాఖపట్నం ఆధ్వర్యంలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు విశాఖపట్నంలోని ఏవీఎన్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్-కమ్-జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ చిన్నంశెట్టి రాజు సూచనలు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఆర్. సన్యాసి నాయుడు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందించడమే సామాజిక న్యాయ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కులు, చట్టాలపై యువతకు అవగాహన ఉండాలని, అప్పుడు మాత్రమే వివక్షలేని సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### - జాతీయ లోక్ అదాలత్‌పై ప్రత్యేక సమావేశం

న్యాయ అవగాహనా సదస్సు అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు న్యాయ సేవా సదన్‌లో ప్యానెల్ అడ్వకేట్లు మరియు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. 14-03-2026న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి శ్రీ ఆర్. సన్యాసి నాయుడు సూచించారు. పెండింగ్‌లో ఉన్న మోటారు వాహన ప్రమాద బీమా కేసులు (ఎంవీఓపీ), రాజీ పడదగ్గ సివిల్, క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ సంస్థలు సానుకూలంగా స్పందించి బాధితులకు త్వరిత పరిహారం అందేలా సహకరించాలని కోరారు. కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను తగ్గించేందుకు లోక్ అదాలత్ ఉత్తమ వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో ప్యానెల్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే బ్రిడ్జి ఢీ కొని ఇరుక్కుపోయిన లారీ

### - ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం




**విశాఖసిటీ, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నగరం లోని కాన్వెంట్ సమీపంలో వున్న రైల్వే బ్రిడ్జి వద్ద శుక్రవారం అధిక ఎత్తుతో సరకు లోడ్ చేసిన భారీ లారీ రైల్వే బ్రిడ్జి ని ఢీ కొని ఇరుక్కుపోయింది. డ్రైవర్ బ్రిడ్జి ఎత్తు పరిమితిని గమనించకుండా ముందుకు వెళ్లడంతో ఈ ఘటన జరిగింది. ఈ ఘటన తో ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయి, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు గంటసేపు వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రత్యేమ్నాయ మార్గాల వైపు వాహనాలు మళ్లించారు.ఈ తరుణంలో సమాచారం అందుకున్న రైల్వే అధికారులు రైల్వే బ్రిడ్జి ని పరిశీలించి, ట్రాక్ కు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు.రైళ్ళ రాకపోకలు యాదావిదిగా కొనసాగుతున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు.బ్రిడ్జి క్రింద ఇరుక్కున్న లారిని బయటకు లాగటానికి ట్రాఫిక్ పోలీసులు అధికారులు కృషి చేశారు.

# ఎన్ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రై మొబిలిటీ చాలెంజ్ కార్యక్రమం



ఆనందపురం, ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్: ఎన్ఎస్ఆర్ఐటి స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20 మరియు 21 తేదీలలో నిర్వహిస్తున్న ట్రై మొబిలిటీ ఛాలెంజ్ 24 గంటల హ్యాకథాన్ కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా పూర్తయ్యింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక దృక్పథం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై ఆసక్తిని పెంపొందించే ఒక ముఖ్య వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. శంభు ప్రసాద్ గారు, ఈఈఈ విభాగాధిపతి మరియు ఈవెంట్ చైర్మన్ డా. ఆర్.ఎస్.ఆర్. కృష్ణం నాయుడు గారు, కళాశాల కార్యదర్శి డా. ఎన్. ప్రసాద రాజు గారు, మరియు కళాశాల డైరెక్టర్ డా. జె. రాజా మురుగదాస్ గారు పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇలాంటి హ్యాకథాన్‌లు విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని పెంచుతున్నాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్‌లో సాంకేతిక రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డా. అంబలగన్ తంగవేల్ గారు, శ్రీమతి జి. లహరి గారు, విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. డా. అంబలగన్ తంగవేల్ గారు పరిశ్రమలో జరుగుతున్న వేగవంతమైన సాంకేతిక మార్పులు, ఎలక్ట్రిక్ మొబిలిటీ, సాఫ్ట్‌వేర్ ఆధారిత సిస్టమ్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యత గురించి వివరించి, విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, ఆచరణాత్మక పరిష్కారాలను రూపొందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. శ్రీమతి జి. లహరి గారు విద్యార్థుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు ప్రొఫెషనల్ దృక్పథం ఎంతో ముఖ్యమని తెలియజేసి, ఇలాంటి హ్యాకథాన్‌లు వారి భవిష్యత్ కెరీర్ అభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఆర్ఐటి ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ జెర్సీని ముఖ్య అతిథులు, ప్రిన్సిపాల్ గారు, కార్యదర్శి గారు, డైరెక్టర్ గారు మరియు ఈఈఈ విభాగాధిపతి గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ జెర్సీ ఆవిష్కరణ విద్యార్థుల్లో ఐఈఈఈ కార్యకలాపాల పట్ల మరింత ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సాంకేతిక సంఘాలలో చురుకైన భాగస్వామ్యానికి ప్రేరణనిచ్చే ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా వారు ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కార్యకలాపాలను మరింత విస్తరించి, విద్యార్థులు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు జట్లుగా ఏర్పడి, వివిధ ఆధునిక సాంకేతిక అంశాలపై తమ వినూత్న ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో అభివృద్ధి చేస్తూ, ప్రాక్టికల్ మోడల్స్ మరియు సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను రూపొందించడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకత, జట్టు సహకారం, సమస్య పరిష్కార నైపుణ్యం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తూ, వారి భవిష్యత్ సాంకేతిక ప్రగతికి మార్గదర్శకంగా నిలిచింది.

# తగరపువలసలో తాగునీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన



**భీమిలి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** సత్యనారాయణ మెట్ట స్థానిక ప్రజల చిరకాల వాంఛ అయిన తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచే దిశగా భీమిలి నియోజకవర్గం 2వ వార్డులో కీలక అడుగు పడింది. శుక్రవారం ఉదయం10 గంటలకు సత్యనారాయణ మెట్ట ప్రాంతంలో జీవీఎంసీ (జీవీఎంసీ) నిధులు 9.0 లక్షలతో స్థానిక కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మెట్ట ప్రాంత ప్రజలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారులతో చర్చించి ఈ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆమె హామీ ఇచ్చారు. అక్కడ ఉన్న స్థానికులందరూ ఈ సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెల్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, కాంట్రాక్టర్, మరియు జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రవిశ్వవిద్యాలయం టైక్వాండో పురుషులు, మహిళల జట్టు ఎంపికలు




**విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం టైక్వాండో పురుషులు, మహిళల జట్టు ఎంపికలు గురువారం ఏయూ న్యూ జిమ్నాజియంలో జరిగాయి. ముఖ్యఅతిథిగా డీన్ ఇంఫ్రా ప్లానింగ్ ఆచార్య కె. శ్రీనివాసరావు పాల్గొని ప్రారంబించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా వస్తాయన్నారు. టైక్వాండో జట్టు లు యూనివర్శిటి పోటీల్లో ప్రతిభ సాదించి వర్సిటికి మంచి పేరు తేవాలన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ టైక్వాండో పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులకు టి.ఎ డి.ఎ తోపాటు ట్రాక్ సూట్స్ వంటి క్రీడా పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ చీఫ్ ఇంజనీర్ తిరుపతిరావు, అసోసియేట్ డీన్ ఇంఫ్రా ప్లానింగ్ ఆచార్య అధిసేషు, డ్రాఫ్ట్మన్ పైడిరాజు, సాంకేతిక కళాశాల పిడీ సురేష్, కోచ్ రమేష్ సెంట్ జోసెఫ్ కళాశాల పిడీ ప్రవీణ్, గాయత్రీ కళాశాల పిడీ మంగళ గౌరీ, నక్కపల్లి జీడీసీ పీడీ దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో జనతా వారధి కార్యక్రమం

### - ప్రజల వినతులు స్వీకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



**విశాఖసిటీ, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి -- ప్రజలకు ప్రభుత్వానికి వారధి' కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎస్‌వీఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరై ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను జనతా వారధి కార్యక్రమం ద్వారా సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి శుక్రవారం ఉత్తరాంధ్ర జనతా వారధి కార్యాలయంలో ఒక ఎమ్మెల్యే అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు స్వీకరిస్తారని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి ఎన్. విజయానంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వరరావు, దడి పురుషోత్తం రమేష్, జె. దామోదర్ యాదవ్, జనతా వారధి కన్వీనర్ పొలిమేర శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- ఉద్యోగుల గ్రీవెన్స్ 16 అర్జీలు - జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువురు ఉద్యోగులు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. న్యాయమైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో 16 మంది ఉద్యోగులు వారి వ్యక్తిగత సమస్యలపై అర్జీలు అందజేయగా అందులో రెవిన్యూ శాఖ వి -8, విద్యుత్ శాఖ-3, వ్యవసాయ శాఖ -2, ఖజానా శాఖ, విద్యా శాఖ, ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య శాఖల ఉద్యోగులు ఒకొక్కటి చొప్పున అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పిజిఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్ నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం

**- డీఈఓ అప్పారావు నాయుడు**



**అనకాపల్లి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28వ తేదీన జరుపడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ అనకాపల్లి వారి ఆదేశాల మేరకు జిల్లాలో గల అన్ని యాజమాన్యములలో గల అనగా ప్రభుత్వ డ ప్రైవేట్ పాఠశాలలు, పాఠశాలల ప్రధానోపాద్యాయులు, కరస్పాండెంట్ లకు ఇందు నిమిత్తం 6 నుండి 9 వ తరగతి చదువుచున్న విద్యార్థులు ఈ నెల 22 వతేదీ లోపల సైన్స్ సమగ్ర మహోత్సవ్ కోసం ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా తెలియజేయడమైనదన్నారు. 6 నుండి 9వ తరగతి వరకు ఎంచుకున్న ఇతివృత్తాలపై తమ భాగస్వామ్యాన్ని నమోదు చేసుకోవాలన్నారు. ప్రోజెక్టులు బహుళ నిపుణల నేతృత్వంలోని ప్యానల్ పరిశీలన చేయబడతాయని, అందు ఎంపిక కాబడిన ఉత్తమ సైన్స్ ప్రోజెక్టుకు అవార్డులు జాతీయ సైన్స్ దినోత్సవం రోజున విజేతలకు అందజేయబడతాయి. 10వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అనుమతించబడరు అని జిల్లా విద్యాశాఖాధికారి ప్రకటనలో వివరించారు.

## భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**- పాత నేరస్తుడు అరెస్ట్ - రూ.30.39 లక్షల విలువైన 16.5 తులాల బంగారం స్వాధీనం - ఎస్పీ తుహిన్ సిన్హా**





**అనకాపల్లి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** జిల్లాలోని మునగపాక మండలంలో జరిగిన భారీ గృహ దొంగతనం కేసును అనకాపల్లి జిల్లా పోలీసులు అత్యంత వేగంగా, కేవలం నాలుగు రోజుల్లోనే కేసును ఛేదించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో తుహిన్ సిన్హా శుక్రవారం నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టి, రికవరీ చేసిన సొత్తును వెల్లడించారు. ?ఫిబ్రవరి 15న శివరాత్రి పర్వదినం సందర్భంగా మునగపాక మండలం, గంతవానిపాలెంకు చెందిన కరణం ఉమావతి తన ఇంటికి రాత్రి 9:30 గంటరకు తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లి తిరిగి 10:30 గంటకు వచ్చి చూడగా, గుర్తుతెలియని వ్యక్తులు బీరువాలోని 17.5 తులాల బంగారాన్ని దోచుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మునగపాక పోలీసులు కేసు నమోదు చేశారు. పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టి, ఫిబ్రవరి 19 రాత్రి కొక్కిరపల్లి జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితుడు కోన రాజేష్ (23), అనకాపల్లి టౌన్ నివాసి. ఇతను పాత నేరస్తుడు అని విచారణలో తేలింది. ఇతనిపై గతంలోనూ అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు గృహ దొంగతనం కేసులు నమోదయ్యాయి. ?ప్రస్తుతం నిందితుడి నుండి 16.5 తులాల (192.3 గ్రాములు) బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ.30,39,000/- అని అంచనా వేశారు. ?ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న పటిష్ట చర్యల వల్ల దొంగతనాల కేసులలో రికవరీ శాతం గణనీయంగా పెరిగిందని గణాంకాలను వివరించారు. 2024 సంవత్సరంలో 46% కేసుల్లో డిటెక్షన్, 60% శాతం ప్రాపర్టీ రికవరీ, 2025 సంవత్సరంలో 59% కేసులలో డిటెక్షన్, 63% ప్రాపర్టీ రికవరీ, ?"2026 సంవత్సరంలో ఇప్పటివరకు నమోదైన రెండు ప్రధాన కేసులలోనూ 100% డిటెక్షన్ 100% ఆస్తి రికవరీ సాధించడం జిల్లా పోలీసుల పనితీరుకు నిదర్శనం" అని ఎస్పీ కొనియాడారు. ఇళ్లకు తాళం వేసి వెళ్లేవారు లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్ సేవలను తప్పనిసరిగా వాడాలి. ప్రతి వీధిలో, ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరగాళ్లను త్వరగా గుర్తించవచ్చు. ఇంట్లో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉంచడం కంటే బ్యాంక్ లాకర్లను ఉపయోగించడం శ్రేయస్కరం. అనంతరం ?అతి తక్కువ సమయంలో కేసును ఛేదించిన పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచిలి ఇన్స్పెక్టర్ ఎస్.ధనుంజయరావు, మునగపాక ఎస్సై పి.ప్రసాదరావు, వారి సిబ్బంది, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, సిబ్బంది, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ టి.విజయ, ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు.

## ప్రత్యామ్నాయ మార్గాల్లేక స్తంభిస్తున్న ట్రాఫిక్

**- రహదారుల మూసివేత - నత్త నడకన ప్లేయవర్ బ్రిడ్జి నిర్మాణం - వాహనదారులు, అచ్యుతాపురం ప్రజల అవస్థలు - చోద్యం చూస్తున్న ఆర్అండ్ బీ అధికారులు**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** నత్తనడకకు పోటీగా సాగుతున్న అచ్యుతాపురం ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వాహనదారులు, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పనులు. ముందస్తు ప్రణాళికల లోపం, ప్రత్యామ్నాయ రహదారుల ఏర్పాటు లేకపోవడం వల్ల రోజూ ట్రాఫిక్ సమస్యలతో సంభిస్తోంది. రహదారుల తీవ్రంగా ఇబ్బందులు మూసివేతలు చేయడంతో వాహనదారులు పడుతున్నారు. చిన్నవీధులన్నీ రిసిపోతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. అత్యవసర సేవల వాహనాలు, అంబులెన్సు, స్కూల్ బస్సులు కూడా ఆందోళన సమాయానికి కలిగిస్తోంది. అనువత్రులు, ఇరుక్కుపోవడం పాఠశాలలు చేరుకోలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు రోజూ ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సరైన డైవర్షన్ మార్గాలు లేకపోవడం సమస్యను మరింత పెంచుతోంది. నిర్మాణ సామగ్రి రహదారుల పక్కనే పేరుకుపోవడంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఆర్ అండ్ బి అధికారులు, పోలీసులు దోధ్యల చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పరిస్థితిని సమీక్షించి వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ప్రజల జబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు వేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నియోజకవర్గం లో రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత పర్యటన



**నక్కపల్లి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లో రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత పర్యటిస్తారని తెలిపారు. శనివారం పాయకరావుపేట మండలం రాజానగరం పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర, ఉదయం 10:00 గంటలకు రాజానగరం గ్రామంలో వాటర్ ట్యాంకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. వెంకటనగరం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొంటారు.మధ్యాహ్నం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణం నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రిగారి పరిశీ లించి,నక్కపల్లి మంత్రిగారి క్యాంప్ కార్యాలయం వద్ద స్వామివారి వార్షిక కళ్యాణ నేపథ్యంలో అధికారులతో సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొంటారు.




## లింగరాజపురంలో అగ్ని ప్రమాదం

– రెండు పూరిఇల్లు దగ్ధం – సుమారు రెండు లక్షలు ఆస్తి నష్టం



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో లింగరాజు పురం గ్రామంలో శుక్రవారం ప్రమాద సంఘటన చోటుచేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో కెల్ల సింహాచలమమ్మ, రెడ్డి చిన్నమ్మలు ఇల్లు పూర్తిగా కాలిపోయాయి. ఇంటి సామాగ్రి తో పాటు, బట్టలు కాలి బూడిద అయ్యాయని సుమారు రెండు లక్షల మేర ఆస్తినష్టం ఉంటుందని బాధితులు ఆందోళన చెందారు. గజపతినగరం అగ్రిమాపకేంద్రానికి సమాచారం తెలియడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. సంఘటన స్థలాన్ని వీఆర్వో రాము, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి ప్రభుత్వం రావలసిన నష్టపరిహారం అందేలా చర్యలు చేపడతామన్నారు.

## సంఘ విద్రోహసక్తుల పట్ల చట్టం కఠినంగా వ్యవహారిస్తుంది

– బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి



**బొబ్బిలి, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** డ్రగ్స్ ఎక్కడ అమ్మిన, వినియోగించిన,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి బొబ్బిలి పోలీసు స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డిఎస్పీ మేడం మాట్లాడుతూ మహిళలను ఎవరైనా ఈవిటీజింగ్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసినా, వారిపై కఠిన చర్యలు తీసుకొని, వారిని జైలుకు పంపించడం ఖాయమని, కాబట్టి,చట్టానికి లోబడి, చట్టాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరు గౌరవంగా ముందుకు పోవాలని తెలిపారు.

## విద్యార్థులను ఈవోజింగ్ చేస్తే కఠిన చర్యలు



**రామభద్రపురం, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** విద్యార్థులపై ఈవోజింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెలమల ప్రసాదరావు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్లో శుక్రవారం మహిళా పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలపై దాడులు జరిగిన సమయంలో మహిళా పోలీసులు వెంటనే స్పందించాలని తెలిపారు. ఒంటరి మహిళలపై కూడా దృష్టిసారించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగితే ఎంతటివారిపైనైనా ఉక్కుపాదం మోపుతామన్నారు. అలాగే పేకాట, గంజాయి తదితర వాటిపై మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# వేగవతి నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలి

## – అసెంబ్లీలో బేబీ నాయన గళమెత్తింపు



**బాడంగి, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని గొల్లాధి గ్రామ ప్రజలు వేగవతి నదిపై వంతెన లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని శుక్రవారం బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. గొల్లాధి గ్రామానికి చెందిన చిన్నారులు ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లేందుకు పీకల లోతు నీరు ఉన్న వేగవతి నదిని దాటాల్సిన పరిస్థితి నెలకొంది. తల్లిదండ్రులు తమ పిల్లలను భుజాలపై మోసుకుని నది దాటి అవతలికి తీసుకెళ్లి, అక్కడి నుంచి స్కూల్ బస్సు లేదా ఆటో ద్వారా బొబ్బిలి పట్టణానికి చదువుకోడానికి పంపిస్తున్నారు. ఈ పరిస్థితి గ్రామ ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అత్యవసర అవసరాలు, వైద్య సేవలు, నిత్యావసర సరుకుల కొనుగోళ్ల కోసం కూడా గ్రామ ప్రజలు నదిని దాటి బొబ్బిలి పట్టణానికి వెళ్లాల్సి వస్తోంది. ఈ వంతెన నిర్మాణం జరిగితే బాడంగి మండలంతో పాటు రాజాం, గజపతినగరం నియోజకవర్గాలకు చెందిన పలు గ్రామాల ప్రజలకు సుమారు 20 నుంచి 25 కిలోమీటర్ల ప్రయాణ దూరం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. గతంలో నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, మాజీ మంత్రి సుజయ కృష్ణ రంగారావు కృషితో ఈ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత అనుమతి ఉన్నప్పటికీ, వంతెన నిర్మాణం అమలులోకి రాకపోవడం విచారకరమని అన్నారు. గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఈ సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి, వేగవతి నదిపై వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని బేబీ నాయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణ భద్రత, విద్య, వైద్య సదుపాయాల కోసం ఈ వంతెన అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా ఈ గ్రామంలో అధిక సంఖ్యలో పవన్ కళ్యాణ్ అభిమానులు ఉన్నారని, వారు కూడా వంతెన నిర్మాణం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణానికి శ్రీకారం చుడాలని ఎమ్మెల్యే బేబీ నాయన కోరారు.

# 'స్వచ్ఛ రథం' వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**కొత్తవలస ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :** శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కొత్తవలస మండలంలో పర్యటించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రభుత్వం కేటాయించిన 'స్వచ్ఛ రథం' వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలమని, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక స్వచ్ఛ రథాన్ని కేటాయించిందని తెలిపారు. వ్యర్థాల సేకరణను వేగవంతం చేస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. డిపిఓ డివి మల్లికార్జునరావు. జడ్పీ సీఈవో టీవీ సత్యనారాయణ తో కలిసి పారిశుద్ధ కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో బి నాగేంద్రప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో బి శ్రీదేవి. గ్రాూజూ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొరపల్లి రాము, కార్యనిర్వహక కార్యదర్శి నక్కరాజు చిన్న రాము, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, జనసేన నాయకులు గొర్రెపల్లి రవికుమార్. మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కొత్తవలస గ్రామ పార్టీ అధ్యక్షులు కోరుపోలు అప్పారావు, పిల్లా అప్పలరాజు, మిడతాన కాశి, గొంప దుర్గా ఉమేష్, బంగారు రమేష్ , స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు మరియు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు





**తెర్లాం ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** కాగాం పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు అమ్మవారి పూజలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజ లాచరించారు. అలాగే అమ్మవారి తీర్థం పుచ్చుకున్నారు. మూడురోజులు పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాలని విజయ వంతం కావాలని ఆయన ఆశించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని కలశాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో భద్రపరిచారు. పాములవలస కాగా మాదంబట్లవలస గ్రామాల మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్రహానికి కుంకుమ పూజ పసుపు నీళ్లతో పూజించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేసి పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలను జయప్రదం చేయాలని భక్తులను దూర ప్రాంతాల నుంచి వచ్చిన అతిధులను కోరారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో అధికారులు అనధికారులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణంకి శ్రీకారం చుట్టిన సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు



**ఆనందపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ పరిధిలో బంగారమ్మ తల్లి గుడి దగ్గర నుంచి సచివాలయం వరుకూ సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పనులు ప్రారంభించే దిశగా సహకరించిన యంయల్ఏ గంటా శ్రీనివాసరావు పట్ల ఆ పంచాయతీ ప్రజలు సంతోషం తో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్రక్రమంలో సర్పంచ్ బి ఆర్ బి నాయుడు మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తట్రాజు అప్పారావు, బంకు రాజు ,మజ్జి రమేష్ నాయుడు,ఉప సర్పంచ్ పిల్లా సూరిబాబు, మాజీ ఉప సర్పంచ్ బాలి వెంకట రాజు,కాంట్రాక్టర్ జనసేన నాయకులు తాట్రాజు అప్పలరాజు, వార్డు సభ్యులు బాలి త్రినాద్ లు పాల్గొన్నారు.

# ఆంధ్రవిశ్వవిద్యాలయం చదరంగం మహిళల జట్టు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:**ఆంధ్రవిశ్వవిద్యాలయం చదరంగం మహిళల జట్టు ఎంపికలు ఏయూ ఓల్డ్ జిమ్నాజియంలో మహిళల చదరంగం క్రీడా కారులను ఏ యూ డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయమోహన్ అభినందించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ యూనివర్శిటి పోటీల్లో ప్రతిభ సాదించి వర్సిటికి మంచి పేరు తేవాలన్నారు. సౌత్ జోన్ యూనివర్సిటీ పోటీలు గీతం యూనివర్సిటీ లో ఈ నెల 21 నుంచి 23 వరకు మహిళా చదరంగం పోటీలు జరుగుతాయాన్నారు. ఏ యూ తరుపున ఈ క్రీడా కారులు పాల్గొనున్నరని తెలిపారు. ఈ కార్యక్రమం లో గొన్న కాలేజీ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ జీ హేమచంద్ నాయుడు, గాయత్రీ కాలేజీ ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ ఉమాదేవి, చదరంగం క్రీడా కారులు పాల్గున్నారు.

## కృత్రిమ మేధ యువ భవిష్యత్తుకు ప్రమాదం కాదు అవకాశం
## గీతం సదస్సులో ఐటి పరిశ్రమల నిపుణులు వెల్లడి



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** కృత్రిమమేధస్సు (ఏఐ) మానవ సామర్థ్యాలకు ముప్పు కాదని ప్రస్తుత తరానికి ఇది గొప్ప అవకాశమని ముఖ్యంగా ఐటి రంగంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోనున్నాయని భావించడం సరికాదని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్ శుక్రవారం నిర్వహించిన గీతమ్ హెచ్ ఆర్ ఇంటరాక్షన్ మరియు వాల్యూ ఎక్సేంజ్ కార్యక్రమంలో ఐటి పరిశ్రమ నిపుణులు పేర్కొన్నారు. ప్రవేశ స్థాయి ఉద్యోగాల స్వరూపాన్ని ఏఐ వేగంగా మారుతున్నప్పటికి విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, నైతిక నిర్ణయ సామర్థ్యం, నిరంతర అభ్యాస దృక్పథం వంటి మానవ లక్షణాలు అపూర్వమైనవని వారు అభిప్రాయపడ్డారు. ఏఐ ఆధారిత మారుతున్న ఉపాధి పరిస్థితుల్లో నిలదొక్కుకోవాలంటే విద్యార్థులు అందుకు తగ్గ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ నూతన విద్యా విధానం (ఎనఇపి) ద్వారా విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులతో పాటు మైనర్ సబ్జెక్టులుగా ఇతర అంశాలను సహితం ఎంపిక చేసుకుని విభిన్న నైపుణ్యాలను అభ్యసించే అవకాశాలు పెరిగాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ యుగంలో నిరంతరం నైపుణ్యాలను పెంపొందించుకునే జీవితాంత విద్యార్థులుగా మారాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశంలో భాగంగా ఐటి కంపెనీల ప్రతినిధులు యువతలో తాము ఆశిస్తున్న కొత్త నైపుణ్యాలు, ప్రవేశ స్థాయి ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, భవిష్యత్తులో ఉద్యోగస్తుల పాత్ర వంటి ముఖ్యఅంశాలు చర్చించారు. ప్రముఖ సంస్థల హెచఆర్ నిపుణులు చర్చల్లో ఎల్‌టిఐ మింద్ర సంస్థ హెచఆర్ ప్రిన్సిపల్ డైరక్టర్ అశోక్ రంజిత్, ఇవై ఎగ్గిక్యూటివ్ డైరక్టర్ (గ్లోబల్ బిజినెస్ టెక్నాలజి) శాంతి మహేశ్వరి, పిరమిడ్ కన్సల్టింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (హెచఆర్) రంజిత్ శర్మ, అదీక్ సైటిక్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ అరుణ్‌కుమార్ సింగ్, సిలికాన్ ల్యాబ్స్ టాలెంట్ అక్విజిషన్ హెడ్ జాక్సన్ జాన్సన్, ఎంఫాసిస్ ఇండియా క్యాంపస్ హెడ్ జోషువా డేవిడ్, కోర్ హెల్త్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ గుంజన్ మిశ్ర, నెట్ యాక్సిస్ వ్యవస్థాపకురాలు రిచా షిలేష్, యాక్షన్ ల్యాబ్స్ సిపిఓ వీరరెడ్డి, ఒస్వాల్ ఇన్ఫోసిస్టమ్ సిహెచ్ ఆర్వో అన్నీ భాటియా, జీజే కన్సల్టింగ్ వ్యవస్థాపకురాలు జ్యోత్స్నా, ఇంటర్‌గ్లోబ్ ఎయిర్ ట్రాన్స్ పోర్ట్ హెడ్ (హెచఆర్) అర్చనా భరద్వాజ్, సువేవ్ సాఫ్ట్ సంస్థ డైరక్టర్ సురేంద్ర దేవి, ప్రయాఫ్ సిహెచ్ ఆర్వో కృతివాసన్ శివరామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. విద్యా సంస్థలలో నిర్వహించే ప్రాంగణ నియామకాలలో విద్యార్థులకు వచ్చే మార్కుల కంటే వారి నైపుణ్యాలు, భావ ప్రకటన సామర్థ్యం, విశ్లేషణాత్మక ఆలోచన (ఎనలిటికల్ స్కిల్స్), నైతిక విలువలు, కొత్త అంశాలను నేర్చుకోవాలనే తపన తాము పరిశీలిస్తామని హెచ్ ఆర్ నిపుణులు తెలిపారు. లింక్‌డెన్ వంటి సామాజిక మాధ్యమాలలో విద్యార్థులు ఎంత క్రియాశీలతతో ఉన్నారు అనే విషయాలతో పాటు సాంకేతిక చర్చలలో వారి అభిప్రాయాలను పరిశీలిస్తామని తెలిపారు. కృత్రిమ మేధ సాధనాలను ఉపయోగిస్తునే తమలోని సృజనాత్మక శక్తిని విద్యార్థులు ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్‌లు డాక్టర్ రోజీన మాధ్యు, డాక్టర్ ఎడ్విన్ ఆంథోనీ, శ్రీమతి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గీతం 21 నుంచి సౌత్ జోన్ యూనివర్సిటీ చదరంగం పోటీలు

**- 400 మంది మహిళా క్రీడాకారుల రాక**




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఫిబ్రవరి 21 నుంచి 23వ తేదీ వరకు దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం (చెస్) పోటీలను నిర్వహిస్తున్నట్లు గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్ తెలియజేశారు. గీతం విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేఖ రుల సమావేశంలో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గీతంలో జరిగే సౌత్ జోన్ చదరంగం (మహిళలు) పోటీలకు దక్షిణ భారత దేశంలోని 80విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది చదరంగం క్రీడాకారిణులు పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పోటీలకు అత్యధికంగా కర్ణాటక నుంచి 31 జట్లు, తమిళనాడు నుంచి 19 జట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి 19 జట్లు, తెలంగాణా నుంచి 8, కేరళ నుంచి 7 జట్లు చొప్పున, పాండిచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ పోటీలలో పలువురు గ్రాండ్ మాస్టర్‌లు, అంతర్జాతీయ మాస్టార్‌లు, ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ (ఎఫఐడిఇ) రేటెడ్ క్రీడాకారిణిలు పాల్గొనున్నారని తెలిపారు. గీతం నుంచి ఇద్దరు ఫెడరేషన్ రేటెడ్ క్రీడాకారిణులు పోటీలలో పాల్గొంటారని వెల్లడించారు. గత ఏడాది విజేతలుగా నిలిచిన మద్రాసు విశ్వవిద్యాలయం, అన్నా విశ్వవిద్యాలయం, భారతీయార్ విశ్వవిద్యాలయం, ఎసఆరఎమ్ విశ్వవిద్యాలయం ఈ జట్లు చెస్ వరల్డ్ ర్యాంకింగ్ క్రీడాకారిణిలు, దాదాపు 50 మంది కోచ్‌లు, మేనేజర్‌లు ఈపోటీలకు హాజరవుతున్నారని తెలిపారు. పోటీలకు ఛీఫ్ ఆర్బిట్రేటర్ గా జి.వి.కుమార్, సహాయ ఆర్బిట్రేటర్‌లుగా ప్రసాద్, శ్రీకాంత్‌లు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు సంబంధించి విస్తృతత ఏర్పాట్లు చేశామన్నారు. విలేరుల సమావేశంలో లక్ష్మిభాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పిజికల్ ఎడ్యుకేషన్ డీన్ (గాల్వియర్) కృష్ణకాంత్ సాహు, గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ జి.శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపశ్వి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఖాన్ శాస్త్రీయ కథనాలకు అరుదైన గౌరవం



**ఆరిలోవ, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** అపోలో సీనియర్ ఆర్థోపెటిక్ సర్జన్, హెచ్ ఓ డి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ శాస్త్రీయ కథనాలకు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది మే నెలలో మలాగా స్పెయిన్ లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎఫర్ట్ (యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ నేషన్ల ఆర్థోపెడిక్ అసోసియేషన్ ఇన్ ఆర్థోపెడిక్ ఢ టమాట్రలజీ) వార్షిక సమావేశంలో ప్రదర్శన కోసం అంగీకరించబడినట్లు ఎఫోర్ట్ కాన్ఫరెన్స్ సైంటిఫిక్ కమిటీ ఒక లేఖను విడుదల చేసినట్లు డా. ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక శాస్త్రీయ వ్యాసంలో హిప్ ఆస్టియో అర్థరైటిస్ కోసం బి ఎం ఎ సి ఇంజక్షన్ ని రెండు సంవత్సరాల ప్రయోగాత్మక ఫలితాలు ఉన్నాయని, మరొక వ్యాసంలో మోకాలిలో క్షీణించిన మినిస్టర్ గాయాలకు పిఆర్పి ఇంజక్షన్ల యొక్క 18 నెలల ప్రయోగాత్మక ఫలితాలకు సంబంధించినట్లు ఖాన్ తెలిపారు. డాక్టర్ ఖాన్ సమకూర్చిన రెండు శాస్త్రీయ పరిశోధనల యూరోపియన్ వార్షికోత్సవ ఆమోదించడం డాక్టర్ ఖాన్ కు అరుదైన గౌరవంగా భావిస్తున్నామని అపోలో సి ఓ ఓ డాక్టర్ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# మజ్జి చిన్న శ్రీనుకు నూకాలమ్మ తల్లి మహోత్సవాలకు ఆహ్వానం

**భీమిలి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి మహోత్సవాలకు నూకాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు, భీమిలి నియోజకవర్గ ముఖ్య నాయకులు శుక్రవారం విజయ నగరం, ధర్మపురి క్యాంప్ కార్యాలయం నందు విజయనగరం జిల్లా జెడ్పీ చైర్మన్, వైఎస్ఆర్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తారని, ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా విచ్చేయా లని చిన్న శ్రీనుని కోరినట్లు తెల్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ఆరోగ్యం..

### - యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య...





నరసన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :నరసన్నపేట మండలం యారబాడు గ్రామంలో శ్రీ శ్రీ రామాలయ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో గ్రామస్తుల ఉమ్మడి కృషిని అభినందించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక సంతోషం దైవానుగ్రహం లభిస్తాయని చైతన్య అన్నారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళిధర్ జెడ్పీటీసీ చింతు రామారావు,జిల్లా అంగన్వాడి విభాగం అధ్యక్షులు పుట్ట ఆదిలక్ష్మి ,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, ఎంపిటిసి రువ్వ వాసుదేవరావు,సర్పంచ్ ఉంగటి రాజు , రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్, యూత్ ప్రధాన కార్యదర్శి మార్పు శేఖర్, రుప్ప బాలకృష్ణ , యారబాటి కన్నబాబు , మోహన్ తదితరులు పాల్గొన్నారు. నరసన్నపేట మండలం చేనులవలస గ్రామంలో శ్రీ శ్రీ నీలమ్మతల్లి గ్రామ దేవత ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళిధర్ జెడ్పీటీసీ చింతు రామారావు,జిల్లా అంగన్వాడి విభాగం అధ్యక్షులు పుట్ట ఆదిలక్ష్మి ,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, ఎంపిటిసి రువ్వ వాసుదేవరావు,సర్పంచ్ ఉంగటి రాజు , రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్, యూత్ ప్రధాన కార్యదర్శి మార్పు శేఖర్, రుప్ప బాలకృష్ణ , లబ్బ వెంకటరమణ , లబ్బ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

### - పెళ్లి రిసెప్షన్ లో యువ నాయకులు చైతన్య



పోలాకి మండలం ఈదులవలస జంక్షన్ కన్వేషన్ లో బారికి గురుమూర్తి కుమార్తె పెళ్లి రిసెప్షన్ కు హాజరైన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు , మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పల్లి గోపాలరావు , సర్పంచ్ బోర సోమేష్, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు చింతాడ సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం తీరంలో అపార ఖనిజ సంపద

## స్థానికంగానే 'రేర్ ఎర్త్' ప్లాంటు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి!

**- శాసనసభలో శ్రీకాకుళం ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్ --**

**దిగుమతుల భారం తగ్గించి, స్థానికులకు ఉపాధి కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి**



**శ్రీకాకుళం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**శ్రీకాకుళం జిల్లా తీరప్రాంతంలో అపారంగా ఉన్న అరుదైన ఖనిజ సంపదను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, స్థానికంగానే భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో ఆయన ఈ కీలక అంశాన్ని లేవనెత్తి, గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం తీరంలో ఇల్మెనైట్, సిల్లిమనైట్, జిర్కాన్, రూటైల్, గార్నెట్, మోనాజైట్ వంటి అరుదైన ఖనిజాలు అపారంగా ఉన్నాయని, ముఖ్యంగా మోనాజైట్ లో థోరియం, యురేనియం వంటి రేర్ ఎర్త్ మూలకాలు మెండుగా ఉన్నాయని ఆయన సభకు వివరించారు. ప్రస్తుతం కేంద్ర అణుశక్తి శాఖ పరిధిలోని ఐఆర్ఈఎల్ సంస్థ ఏటా కేవలం 5 వేల నుంచి 6 వేల టన్నుల ఖనిజాన్ని మాత్రమే వెలికితీస్తోందని, కానీ మన దేశం ఏటా చైనా తదితర దేశాల నుంచి 60 వేల టన్నులకు పైగా రేర్ ఎర్త్ మూలకాలను దిగుమతి చేసుకుంటోందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ దిగుమతుల భారాన్ని తగ్గించాలంటే స్థానికంగానే ప్లాంటును విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్ లో నిర్మలా సీతారామన్ గారు ప్రకటించిన 'రేర్ ఎర్త్ కారిడార్' లో ఆంధ్రప్రదేశ్, అందులోనూ శ్రీకాకుళం జిల్లా ఉండటం మన అదృష్టమని పేర్కొన్నారు. పర్యావరణానికి, సముద్ర తీరానికి ఎలాంటి హాని కలగకుండా ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. స్థానికంగా ఉన్న నిరక్షరాస్యులకు, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.మంత్రి గారి సమాధానం:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖనిజ సంపద దేశానికే తలమానికం అని, ముఖ్యంగా శ్రీకాకుళం తీరంలో ఉన్న అరుదైన ఖనిజాలతో (బీచ్ సాండ్ మినరల్స్) రాష్ట్రానికి భారీ ఆదాయం, స్థానికులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శాసనసభలో స్పష్టం చేశారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అడిగిన ప్రశ్నలకు ఆయన సవివరంగా సమాధానమిచ్చారు. ఏఎండీ అన్వేషణ ప్రకారం మన రాష్ట్రంలో సుమారు 102 మిలియన్ టన్నుల బీచ్ సాండ్ మినరల్స్ నిల్వలు ఉన్నాయని, శ్రీకాకుళం జిల్లాలోని గార తదితర మండలాల్లో ఈ ఖనిజ నిల్వలు అత్యధికంగా ఉన్నట్లు గుర్తించామని మంత్రి వెల్లడించారు.గత ప్రభుత్వం ఈ ఖనిజ సంపదను ఇష్టానుసారంగా దోచుకుందని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రాంతాలను ఏపీఎండీసీ కి అనుకూలంగా రిజర్వ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందని, చట్టబద్ధమైన అనుమతుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇక్కడి తీరంలో దొరికే ఇల్మెనైట్, రూటైల్, జిర్కాన్, మోనాజైట్ తదితర ఖనిజాలను 'నల్ల బంగారం' గా మంత్రి అభివర్ణించారు. వీటిని కేవలం ముడిసరుకుగా కాకుండా.. ఏరోస్పేస్, డిఫెన్స్, సిరామిక్స్, అణు ఇంధనం, మాగ్నెట్స్ (అయస్కాంతాలు) తయారీకి స్థానికంగానే 'ఇంటిగ్రేటెడ్ వ్యాల్యూ చైన్' డెవలప్ చేస్తామని ప్రకటించారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో, వాల్యూ అడిషన్ ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా విధానాలు రూపొందిస్తున్నామని, దీనిపై నిపుణులతో ఒక సెమినార్ కూడా నిర్వహిస్తున్నామని మంత్రి సభకు తెలియజేశారు.




# శిథిలావస్థలో పాఠశాలలు



**నరసన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్** : నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు రమణమూర్తి శుక్రవారం నాటి శాసనసభ సమావేశాలలో జీరో అవర్లో పాఠశాల సమస్యలపై స్పందిస్తూ కథ ప్రభుత్వం నాడు నేడు పేరుతో పాఠశాలలకు రంగులు వేయడమే చేసిందని, పాఠశాల భవనాలు నిర్మాణాలపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని, ప్రస్తుతం ఆ భవనాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయని, కూటమి ప్రభుత్వంలోని విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ విద్యా వ్యవస్థను గాడిలోకి పెట్టేందుకు ఉపాధ్యాయ నియామకాలు, పాఠశాలల అభివృద్ధిపై, విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, విద్యా వ్యవస్థ మెరుగుకు తీసుకున్న చర్యలపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరము నియోజకవర్గంలోని శిథిలావస్థకు చేరుకున్న 25 పాఠశాలల భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. 14 పాఠశాలల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని ఆయన సభదృష్టి తీసుకొచ్చారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సమాధానంగా స్పీకర్ మాట్లాడుతూ పూర్తి వివరాలతో సంబంధిత అధికారులకు నివేదిక ఇవ్వాలని, ప్రభుత్వం తరఫున శాసనసభ తరఫున అధికారులకు తాము కూడా ఆదేశాలు జారీ చేస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి హామీ ఇచ్చారు.

# రీ సర్వే పరిశీలించిన ట్రైనీ కలెక్టర్ పృథ్వి రాజ



**పలాస, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**పలాస మండలం నీలావతి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జిల్లా ట్రైనీ కలెక్టర్ పృధ్విరాజ్ రీ సర్వే పరిశీలించారు. నీలావతి గ్రామంలో ఎంత భూమి ఉంది ఎన్ని ఎకరాల్లో వరి,జీడి, కొబ్బరి పంటలు సాగు చేస్తున్నారు ఇప్పటి వరకు రీ సర్వే ఎంత శాతం చేశారు రీ సర్వే సమయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా. తదితర అంశాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలాస ప్రాంతంలో దివంగత నేత మాజీ ఎంపీ కణితి విశ్వనాథం కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసేందుకు దరఖాస్తు చేయగా ఆ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్ సమయంలో తహశీల్దార్ విధులు చేయాల్సి ఉండగా పది రోజుల పాటు పలాస తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించడం జరుగుతుందని,అందులో భాగంగా రీ సర్వే ప్రక్రియను పరిశీలించడం జరిగిందని చెప్పారు.ఆయనతో పాటు పలాస తహశీల్దార్ టి కళ్యాణ చక్రవర్తి, డిప్యూటీ తహశీల్దార్ వాయిలపల్లి గిరి, ఆర్ ఐ లు మన్మధరావు, ప్రసాద్ రావు, వీఆర్వో పాడి,అప్పలనాయుడు,రెవెన్యూ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.కార్గో ఎయిర్ పోర్ట్ పై టీములు ఏర్పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ పలాస నియోజకవర్గం పరిధిలోని వజ్రపుకొత్తూరు,మందస మండలాల మధ్యలో ఏర్పాటు చేయనున్న కార్గో ఎయిర్ పోర్ట్ పై పలాస ఆర్ డి ఓ కార్యాలయంలో శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై టీములు ఏర్పాటు చేశారు. కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో భాగంగా ముందుగా మట్టి, నీటి నమూనాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలన్నారు. సమావేశంలో పలాస ఆర్ డి ఓ జి వెంకటేష్, భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ జయదేవి, సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, వజ్రపుకొత్తూరు, మందస తహశీల్దారులు సీతారామ మూర్తి, శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు




## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన ఎమ్మెల్యే జయకృష్ణ, నేతలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేతో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు, గంట సంతోష్ కుమార్, జాడ శ్రీధర్, కొంచాడ అరుణ్ కుమార్, కొండదాడి రాజేష్ గుప్త తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పాలకొండ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులు మరియు పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రితో వారు సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించాలని కోరారు.

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగరాదు

### – డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత సూచన





**మక్కువ, ఫిబ్రవరి 20,(మేజర్ న్యూస్) :** రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్రల ఇలవేల్పు శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా చర్యలు చేపట్టాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ (విశాఖపట్నం) డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత సూచించారు. శుక్రవారం ఆమె శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయాలను సందర్శించారు. ఈ ఏడాది జాతర సజావుగా నిర్వహించిన అధికారులను కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. తదుపరి ఇప్పటికే నాలుగు వారాలు ముగిసినప్పటికీ, ఇంకా మరో ఆరు మంగళ వారాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండలు అధికంగా ఉన్నందున అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తగు ముందస్తు జాగ్రత్తలు, తీసుకోవాలని ఆమె ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్, చైర్మన్ నైదాన తిరుపతిరావుకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె చదురు గుడి, వనం గుడిలను సందర్శించి ప్రత్యేక పూజలు సమర్పించారు. పరిశీలించి తగు సూచనలు చేశారు. శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ సందర్శనలో భాగంగా ఆమె వెంట ఉప కమిషనర్ కార్యాలయం సూపరింటెండెంట్ ఎస్ విజయ్ కుమార్, పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్ రాజారావు, శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ చైర్మన్ శ్రీ నైదాన చిన తిరుపతి, తదితర సిబ్బంది పాల్గొనిరి. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వణాధికారి బి శ్రీనివాస్ ఆలయ సాంప్రదాయ ప్రకారం డిప్యూటీ కమిషనర్ కు పట్టు వస్త్రాలతో పాటు శ్రీ పోలమంబ అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

## మహోన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ

### – రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు – మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** మహోన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి పూడి తిరుపతి రావు అన్నారు. మండల పరిధిలోని చిలకాం గ్రామంలో శుక్రవారం పార్వతీ పురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఏకాత్మ మానవతా సిద్ధాంతాలను ఆధారంగా చేసుకుని సేవాభావంతో సమాజ నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలనే సంకల్పంతో ప్రశిక్షణ మహా అభియాన్‌ను నిర్వహించారు. ఈ ప్రశిక్షణ కార్యక్రమంలో సిద్ధాంత బద్దమైన రాజకీయ అవగాహన సంస్థా గత బలోపేతము, ప్రజాసేవ దృక్పథం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.అనంతరం ఈప్రశిక్షణ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు మాట్లాడుతూ సమాజంలో చిట్టచివర ఉన్న వ్యక్తి వరకు స్వాతంత్ర్య ఫలాలు అందాలని అందుకోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీ యమని భావితరాలకు ఆచరణీ యమని పేర్కొన్నారు.పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ భారతీయ జన సంగ్ నాయకుడని ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతకర్త అని పేర్కొన్నారు అదేవిధంగా భావన బలంగా నమ్మిన వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్రేగా పరిరక్షనే లక్ష్యంగా కాంగ్రెస్ పోరాటం



**పార్వతీపురం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం నియోజకవర్గం మండల పరిధిలోగల వెలగవలస పంచాయతీలో బచావో సంగ్రహ్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వెలగవలస పంచాయతీతో పాటు పిండి లోవా, బిల్ల గుడ్డి వలస తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పర్యటించి మహాత్మ గాంధీజీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధానాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జి బత్తిని మోహన్ మాట్లాడుతూ పేదలు బతుకుతున్న ఉపాధిపై బిజెపి ప్రభుత్వం కక్ష కట్టిందని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని తెలిపారు. మహాత్మా గాంధీజీ పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, ఉపాధి వేతన దారులకు రోజుకు 400 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ నిధులు కేంద్ర ప్రభుత్వమే పూర్తిస్థాయిలో భరించాలని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పోరాటం చేస్తుందని పీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి త్వరలో పార్వతిపురం మన్యం జిల్లాలో ఉపాధి పరిరక్షణ యాత్ర చేపట్టనున్నట్లు తెలియజేశారు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొక్కాపు వెంకటరమణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మజ్జి వెంకటరమణ, మామిడి చంద్రకాంత్, పాడి సురేష్, నిమ్మక సింహాచలం మరియు గ్రామపంచాయతీ పెద్దలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఇంటర్ ప్రశ్నాపత్రాల రెండో సెట్



**సీతానగరం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :** ఈనెల 23నుండి ప్రారంభంకానున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి మొదటి సెట్ ప్రశ్నాపత్రాలు గురువారం రాగా, శుక్రవారం రెండోసెట్ ప్రశ్నాపత్రాలు రాగా పోలీస్ స్టేషన్ లో భద్రత పరిచారు. శనివారం నాడు మూడో సెట్ ప్రశ్నాపత్రాలు రానున్నాయని రెండు పరీక్షాకేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు కె.శాంతి, గొట్టాపు తవిటినాయుడు, డిపార్ట్మెంటల్ అధికారులు ఎం.రాజేష్, అల్లాడ రామారావులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు చేరిన ప్రశ్నాపత్రాలను స్టేషన్లో భద్రపరిచినట్లు ఎస్ఐ కె.హేమలత తెలిపారు. ఇదిలాఉండగా రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షల ఏర్పాట్లపైన, ఇన్విజిలేటర్లపైన తదితర అంశాలపై సమావేశాలను నిర్వహించినట్లు రెండు పరీక్షాకేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు కె.శాంతి, గొట్టాపు తవిటినాయుడులు తెలిపారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

### ఎంపీపీ రామారావు అధ్యక్షతన సమావేశం : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించనున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడించారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంను శనివారం మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశం కు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు విధిగా హాజరు కావాలని కోరారు. అదే విధంగా మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంకు మండల పరిధిలోని ఆయా శాఖల అధికారు లు విధిగా హాజరు కావలసి ఉందని తెలిపారు.పలు సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## విద్యుత్తు లైన్ల పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగూరు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో మండల విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో నిర్వహణ పనులు శుక్రవారం చేపట్టారు. నాగూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని నాగూరు, చిలకాం దత్తివలస, కారివలస, రావి వలస, లఖనాపురం తదితర గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఆటంకం లేకుండా ఉండేలా మెయింటినెన్స్ పనులను చేపట్టడం జరిగిందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనివాస నాయుడు వెల్లడించారు. ఈమేరకు ఆయా గ్రామాలకు విద్యుత్తు సర ఫరా నిమిత్తం ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్ ల పరిధిలో ఉన్న చెట్లు కొమ్మలను తొలగించేందుకు ఒక చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.ప్రస్తుత వేసవికాలంలో గాలులు వీచే అవకాశం ఉన్నందు వల్ల విద్యుత్తు లైన్ ల పరిధిలో నిర్వహణ పనులు శుక్రవారం చేపట్టామని తెలిపారు.నాగూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో చేపట్టిన మెయింటినెన్స్ పనులు కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరిగిందని ఏఈ శ్రీనివాసనాయుడు పేర్కొన్నారు.

## నేడు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం



**బాడంగి, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** బాడంగి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యజ్జల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్. రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు శుక్ర వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. మండల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా అభివృద్ధి పనుల పురోగతి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు పరిస్థితి తదితర అంశాలు సమావేశంలో ప్రధానంగా చర్చకు రానున్నట్లు తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, కో–ఆప్టెడ్ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల సమగ్ర అభివృద్ధికి తమ విలువైన సూచనలు అందించాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## దేవేరుల కళ్యాణాలకు గోధుమ రాయి

### – కార్యక్రమంలో పాల్గొన్న ముత్తైదువులు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి పురాతన ద్వాదశ దేవాలయంలో వేంచేసిన దేవేరుల కళ్యాణాలకు గోధుమరాయ ముహూర్తంతో శుక్రవారం అంకురార్పణ చేశారు. ఈనెల 27న ద్వాదశ ఆలయ సన్నిధిలో ఒకే వేదికపై స్వామివార్లకు కళ్యాణాలను అంగ రంగ వైభవంగా నిర్వహించనున్నారు. అందులో భాగంగా శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి వారికి, శ్రీ ఛాయాపద్మిని సమేత సూర్యనారాయణ మూర్తి స్వామి వారికి, శ్రీ సీతారామస్వామి వారికి, శ్రీ రమ సమేత సత్యనారాయణ స్వామి వారికి, శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి వారికి ఒకే వేదికపై కళ్యాణాలను నిర్వహించడం అనాధగా వస్తున్న ఆచార సాంప్రదాయం. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గోధుమరాయితో కార్యక్రమాన్ని నిర్వహించి శాస్త్రోత్వంగా కళ్యాణాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో సూపర్ సిక్స్ పథకాలకు కేటాయింపులు నిల్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** ఏపీ రాష్ట్ర బడ్జెట్ లో సూపర్ సిక్స్ పథకాలకు కేటాయింపులు లేవని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు అన్నారు. మండలంలోని కొండగుంపాంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ.3 లక్షల 32వేల కోట్లతో భారీ బడ్జెట్ రూపొందించినా కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని విమర్శించారు. ఈ బడ్జెట్ లో కొత్తవారికి సామాజిక పింఛన్లు, మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతికి కేటాయింపులు చేయలేదన్నారు. ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ బారెడు కేటాయింపులు మూరెడు అన్నచందంగా తయారైందన్నారు. సమావేశంలో పోలిపల్లి సూరి పాల్గొన్నారు.

## వైభవంగా ఆత్మలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** మండలంలో ఏటి అగ్రహారంలో కొత్తమ్మ తల్లి, ఆత్మలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వ హించారు. కార్యక్రమంలో టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, పూసపాటిరేగ ఎఎంసి చైర్మెన్ ప్రతినిధి గేదెల రాజారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రీధర్, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదవటం, రాయటంపై కృషి చేయాలి

## ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పరిశీలించిన ఎంఇఓ పెంటయ్య



**రామభద్రపురం. మేజర్.న్యూస్ 20 పిబ్రవరి :** ప్రాథమిక స్థాయి 3, 4, 5 తరగతుల విద్యార్థులు తప్పనిసరిగా  చదవటం, రాయటం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయగలిగే స్థాయిలో ఉండాలని మండల విద్యాశాఖాధికారి 2 పెంటయ్య సూచించారు. శుక్రవారం ఆయన ఆకస్మికంగా నాయుడు వలస పాఠశాలను సందర్శించారు. 75 రోజుల ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించారు 3,4,5తరగతుల విద్యార్థులు ఆంగ్లములో రోజువారీ చేస్తున్న అభ్యసనాన్ని, కృత్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం ముగిసే నాటికి ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదివి, రాయగలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.వీరితో హెచ్ ఎమ్ వేణు, ఆంగ్లభాషా పాఠశాల సహాయకులు జెసి రాజు ఉన్నారు.

## ఈనెల 23 24 25 రామభద్రపురం చిన్నమ్మ తల్లి పండగ





**రామభద్రపురం, మేజర్.న్యూస్ 20 ఫిబ్రవరి :** రామభద్రపురం చిన్నమ్మ తల్లి గ్రామ దేవత పండగను ఈ నెల 23.24 25 జరుగును. భక్తులంతా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని. బొబ్బిలి రూరల్ సిఐ శ్రీనివాస్ ఎస్ఐ ప్రసాద్ రావులు తెలిపారు. రామభద్రపురంలో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు ఉపసర్పంచ్ చింతల రామకృష్ణ కమిటీ సభ్యులతో సిఐ సమావేశం నిర్వహించారు. పండగలో ఎవరైనా గొడవలు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండగకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామ పెద్ద చింతల రామకృష్ణ మాట్లాడుతూ చినమ్మతల్లి పండగకు వచ్చే వేలాదిమంది భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎండ తగలకుండా టెంట్లు తాగునీరు ప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు వసంతుల సన్యాసి నాయుడు, ఎం.ప్రకాష్, ఎం.కృష్ణమూర్తి, పూడి రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మండల నాయకులు ఎన్.బాబ్జీ రావుని పరామర్శించిన శంబంగి దంపతులు



**తెర్లాం ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** వైసీపీ మండల నాయకులు నర్సుపల్లి బాబ్జీ రావుని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు చిన్నమ్మల దంపతులు శుక్రవారం పరామర్శించారు. స్థానిక గ్రామంలో ఉన్న మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు గత కొంతకాలంగా అస్వస్థతకు గురి కావడం వలన అతను స్వగృహానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు దంపతులు పరామర్శించి సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని ఆయన భగవంతుని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక వైసీపీ నాయకులు నర్సుపల్లి శ్రీనివాసరావు గేదెల అప్పలనాయుడు ఉన్నారు.

## బాడంగిలో స్కాట్స్&గైడ్స్ సేవా స్ఫూర్తి ర్యాలీ



**బాడంగి, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** స్థానిక పీఎంశ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు రాబర్ట్ బడెన్ పావెల్ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 22న నిర్వహించే వరల్డ్ థింకింగ్ డే సందర్భంగా స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థులు సేవా స్ఫూర్తిని చాటుతూ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కౌట్స్ మాస్టర్ కొల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు బాడంగి ప్రధాన వీధుల్లో విద్యార్థులు స్ట్రీట్ ర్యాలీ నిర్వహించారు. శాంతి, ఐక్యత, సామాజిక బాధ్యత వంటి సందేశాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. “సేవే మా లక్ష్యం”, “దేశ సేవలో ముందుండాలి”, “బి ప్రిపేర్” వంటి నినాదాలతో స్కౌట్స్ విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యన్నారాయణ మాట్లాడుతూ వరల్డ్ థింకింగ్ డే యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవా మనోభావాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ర్యాలీ అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి సమాజ సేవలో ముందుండాలని సంకల్పం చేశారు. మిగిలిన రోజుల్లో వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలు, సర్వమత ప్రార్థనలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## పేదవారికి తక్కువ రుసుంనకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** పేదవారికి తక్కువ రుసుంనకు మెరుగైన వైద్యసేవలు అందించాలని టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ సూచించారు. నెల్లిమర్ల పట్టణంలోని మొయిద జంక్షన్ లో వైద్యులు సారిక చంద్రమౌళి ఏర్పాటు చేసిన ఎస్ఎస్ ఆసుపత్రిని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆసుపత్రిలో సరసమైన రుసుంనకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పూసపాటిరేగ ఎఎంసి చైర్మెన్ ప్రతినిధి గేదెల రాజారావు, కూటమి నాయకులు గురాన చక్రీధర్, నల్లిచంద్రశేఖర్, బయిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం




## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ

మెరకముడిదాం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్. 2026-2027 విద్యా సంవత్సరమునకు గాను ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూలు ఆరవ తరగతిలో ప్రవేశం అయ్యేందుకు ప్రవేశ పరీక్ష కొరకు 12-2-2026 న నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ పరీక్షను12-4-2026 తేదీన మండలంలో గల ఆయా మోడల్ స్కూల్ లో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ నిర్వహించనున్నట్లు గర్భాం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డివియస్ అరుణ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ పరీక్ష ఆన్లైన్ ద్వారా జరుగుతున్నట్లు ఆమె తెలిపారు 5వ తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఈ పరీక్ష నిర్వహించ బడుతుందని తెలిపారు. 5 వ తరగతి విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ పాఠశాలలో బోధనా మాధ్యమం ఇంగ్లీషు లోనే ఉంటుందని, బోధన కొరకు ఎటువంటి రుసుం పాఠశాలలో వసూలు చేయబడవని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్పష్టం చేసారు. ఓసి, బిసి కులాలకు చెందిన విద్యార్థులు 1-9-2014, 31-8-2016 మధ్య జన్మించి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అయితే 1-9-2012 నుండి 31-8-2016 మధ్య వయసు కలవారు ఉండాలన్నారు. దరఖాస్తు చేయగోరే విద్యార్థులు 2024 25 - 2025- 26 సంవత్సరములలో గుర్తింపు పొందిన పాఠశాలలలో చదువుతూ 5వ తరగతి నుండి ప్రమోషన్ పొందే విద్యార్థులు అయి ఉండాలన్నారు. 23.2 .2026 నుండి 3.3. 2026 మధ్యలో www.cse.ap.gov.in లేదా www.apms.aplss.inలో దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుంద న్నారు. బీసీ, ఓసి విద్యార్థులకు 200 రూపాయలు ప్రవేశము, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 125 రూపాయలను చెల్లించాలన్నారు. ఇతర వివరాల కొరకు జిల్లా లేదా మండల విద్యాశాఖ అధికారి వారిని సంప్రదించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ తెలియజేశారు.

# వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామా చేస్తారా : టీడీపీ



**చీపురుపల్లి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :** హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వైసీపీ ఎమ్మెల్సీలను తక్షణమే బర్తరఫ్ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు డిమాండ్ చేశారు. చట్టసభల్లో దేవుడి ఫోటోలను చెప్పులు, బూట్లు వేసుకుని ప్రదర్శించిన వైసీపీ ఎమ్మెల్సీల దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, వారిని తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించిన వైసీపీ నాయకుల తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ పార్లమెంట్ లో గాని, అసెంబ్లీలో గాని, కౌన్సిల్ లో గాని దేవుడి ఫోటో లను ఎన్నడూ ఇలా తీసుకురాలేదు. కనీసం చెప్పులు, బూట్లు విప్పకుండా దేవుడి ఫోటోలను పట్టుకుని ప్రదర్శించడం అత్యంత హేయమైన చర్య అని చెప్పారు. హిందువులు దేవుడి ఫోటోను ఎక్కడ చూసినా చెప్పులు విప్పి నమస్కరిస్తారు. కానీ వైసీపీ నేతలకు కనీస ఇంగిత జ్ఞానం లోపించిందని మండిపడ్డారు. "మీ దగ్గర రుజువులు ఉంటే చూపించండి, రాజీ నామాలు చేస్తాం అని బొత్స సత్తిబాబు ప్రెస్ మీట్ పెట్టి సవాల్ విసిరారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎక్స్ వేదికగా ఆధారాలు పోస్ట్ చేశారు, దాంట్లో వాస్తవాలు తేటతెల్లం అయ్యాయి. ఇప్పుడు బొత్స సత్తిబాబు రాజీనామా చేస్తారా? ఆ ఎమ్మెల్సీల చేత రాజీనామా చేయి స్తారా? వైసీపీ పార్టీ, జగన్మోహన్ రెడ్డి మోకాళ్లపై కూర్చుని, నేలకు ముక్కు రాచి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు. వైసీపీ ఎప్పుడూ అబద్ధాలు ఆడుతూ, ఇతరులు చేసిన అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకుంటోందని విమర్శించారు. రాష్ట్రానికి వైసీపీ చేసింది శూన్యం, తెచ్చింది శూన్యం, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చే సీట్లు కూడా శూన్యమే" అని కిమిడి రామ్ మల్లిక్ నాయుడు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండా లంటే సదరు ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎటువంటి మస్టర్ అప్లోడ్ చేయకుండా చెరువు పనులు చేపట్టిన ఎపివోపై కూలీలు ఆందోళన



**రామభద్రపురం, మేజర్ న్యూస్, ఫిబ్రవరి 20 :** జన్ని వలస గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా 16 గ్రూపులకు గాను కూలీలు చెరువు పనులు కొరకు దరఖాస్తు చేసుకోగా నాలుగు గ్రూపులకే పనులు కల్పించి ఎటువంటి మస్టర్ సెల్లో అప్లోడ్ చేయకుండా నాలుగు రోజులు ఉచితంగా పని చేపట్టిన కూలీలు పేమెంట్ లు ఎవరిస్తారని ఉపాధి హామీ పథకం ఏపీవోను చుట్టిముట్టి ఆందోళనకు దిగారు. మరల వాని బందచెరువు పనులు మొదటివారం చేపట్టికొలతలు కొలిసి పేమెంట్ కు ఇబ్బందులు లేకుండా నేనున్నానని పతివాడ సత్యం, కోరాడ రాము, పత్తి గుల్ల అప్పలనాయుడు తదితరకూలీలు తెలియజేశారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ ను ఏ విధంగా తొలగించారో తెలియజేయాలని అడగ్గా జిల్లా అధికారులు దగ్గర సమాధానం ఉంది నేనేమీ చేయలేదని కూలీలకు తెలిపారు. డిమాండ్ పత్రాలను పరిశీలించగా నాలుగు గ్రూపులకే పని కల్పించినట్లు విలేకరుల పరిశీలనలో వెల్లడయింది. మస్టర్లు పేపర్లు పై అనాముకుడైన పత్తి గుల్ల రామకృష్ణ సంతకం కనిపించింది.

కూలీలు అన్ని గ్రూపులకు పని కల్పించకుండా నాలుగు గ్రూపులకే ఎటువంటి మస్టర్ లేకుండా ఉచితంగా పని చేపట్టి కూలీలను ఆవేదనకు గురి చేశాడని ఏపీవో ముఖం చూడకుండా నానా మాట్లాడారు. ఈ డిమాండ్ పత్రాలతో సోమవారం గ్రీవెన్స్ కు వెళ్లి పిడి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఎక్కువమంది ఎస్సీ కూలీలు ఈ పనులు కు వచ్చి ఉన్నారని చేసిన పనికి పేమెంట్లు ఎవరు చేస్తారని గంటసేపు గందరగోళం చేశారు. అన్ని పంచాయతీల్లో డిమాండ్ ఇచ్చిన ప్రాప్తిన కూలీలకు మస్టర్ సోమవారము ఇవ్వవలసిన, బుధవారం, లేదా గురువారం మూడు రోజులు, నాలుగు రోజులు హాజరు ఫీల్డ్ అసిస్టెంట్లువేస్తున్నారని కూలీలు అంటున్నారు. అయితే జన్ని వలస గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడం వలన పనులు ఇవ్వడానికి ఇబ్బందికరంగా ఉందని ఏపీవో తెలియజేశారు.

# ముమ్మరంగా పూడికతీత పనులు



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలోని అన్ని ప్రధాన వీధులతో పాటు చిన్న చిన్న కాలువల్లో కూడా పూడికతీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నగర పాలక సంస్థ కమిషనర్ బి బాలస్వామి ఆదేశాలతో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి ఆధ్వర్యంలో ప్రజారోగ్య సిబ్బంది కాలువల్లో చెత్తాచెదారాలను తొలగిస్తున్నారు. వాటిని తక్షణమే తరలించే ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ప్రధాన కాలువల్లో జెసిబిలు, బాబ్ కార్టు, డోజర్ల సహాయంతో పూడికలను తొలగిస్తున్నారు. కాలువల్లో చెత్తాచెదారాలను వేయకుండా నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని కమిషనర్ బాలస్వామి నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# యాత్ర ఏర్పాట్లు పరిశీలన



**చీపురుపల్లి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 28వ జాతర మహోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు శుక్రవారం పరిశీలించారు. ఈ నెల 22, 23, 24 తేదీల్లో అత్యంత ఘనంగా జరగనున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 28వ జాతర మహోత్సవాల ముందస్తు ఏర్పాట్లను ఆయన ఆలయ కమిటీ సభ్యులు, అధికారులతో కలిసి జాతర జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి జాతరను కన్నుల పండుగగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు, త్రాగునీరు, పారిశుద్ధ్య తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్వాహకులకు సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగే ఈ జాతరలో భక్తులు, ప్రజలు, టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, స్థానిక టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, రామచంద్రుడు, త్రినాథ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కృత్రిమ గర్భధారణతోనే హైబ్రిడ్ దూడలు జననము



**రామభద్రపురం, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** పాడి రైతులు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు చేయించడం ద్వారా హైబ్రీడ్ ఆడదూడలు జననం అవుతాయని పశుసంవర్ధకశాఖ ఏడీ విష్ణు తెలిపారు. మండల పశువైద్య కేంద్రంలో శుక్రవారం ఆడదూడల ప్రదర్శనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీ పోను రూ.150లకే ఈ ఇంజ క్షను అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 57 తెయిలకు లివర్ టానిక్, ఏలికపాముల నివారణా మందు, మల్టీ మినరల్స్ పం పిణీ చేశామని తెలిపారు. అలాగే ఈ దూడల్లో ఆకర్షణగా ఉన్న మూడు పెయ్యిలకు మొదటి బహుమతి కింద పూడి సత్యం, ద్వితీయ బహుమతి ముగడ అప్పారావు, తృతీయ బహుమతి = బలగ మారయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య డాక్టర్లు అప్పలనాయుడు, జగదీష్ పాల్గొన్నారు.

## ఆమిటి సచివాలయాన్ని సందర్శించిన తహసిల్దార్



**తెర్లాం, ఫిబ్రవరి 20 మే 18 న్యూస్ :** మండల పరిధిలోని ఆమెటి గ్రామ సచివాలయాన్ని తాసిల్దార్ జి హేమంత్ కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది పనితీరు బయోమెట్రిక్ రికార్డులు పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా వాట్సాప్ గవర్నర్స్ (మనమిత్ర) ఫోన్ నెంబర్ 955 23 00 009 పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా పేసేవలో మీ విధి నిర్వహణ వారిపట్ల గౌరవభావాలతో మెలగాలని పనుల నిమిత్తం వచ్చే ప్రజలను సాదరంగా ఆహ్వానించి వారి వారి సమస్యలను పరిష్కరించే దిశగా విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు ఈ సందర్భంగా ఆయనతోపాటు సచివాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై అధికారుల నిర్లక్ష్యం

**- మండల కేంద్రంలో నేటికి పూర్తికాని యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే - సర్వేకు సమయం ఉందంటున్న నిర్లక్ష్యంగా సమాధానం**

**- యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే తనకు సంబంధం లేదంటున్న డిప్యూటీ ఎంపీడీవో - సర్వే చేస్తున్న సిబ్బందికి వత్తాసు పలుకుతున్న మండల అధికారులు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాలను మండల అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాల్సిన మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే త్వరితగతిన పూర్తి చేసే విషయంపై డిప్యూటీ ఎంపీడీవో తనకు సంబంధం లేదంటున్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఎంపీడీవో చూసుకుంటున్నారు తనకు సంబంధం లేదని డిప్యూటీ ఎంపీడీవో అనడం విడ్డూరం. గత కొన్ని నెలల నుండి డిప్యూటీ ఎంపీడీవో విధుల్లో ఎంపీడీవో తల దూర్చడం వల్ల తనకు ఏమీ సంబం ధం లేదన్నట్లుగా డిప్యూటీ ఎంపీ డీవో వ్యవహరిస్తున్నారు. యూని ఫైడ్ ఫ్యామిలీ సర్వేను గ్రామ పంచా యతీల్లో త్వరిత గతిన పూర్తి చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ మండల అధికా రులకు ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారనే చెప్పాలి.

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సంబంధించి మండల కేంద్రంలో సర్వేను తమ ఇళ్లను ఇంకా ఎందుకు చేయలేదని అడిగితే సమయం ఉంది చేస్తాంలే అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. మండల కేంద్రంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేపడు తున్న సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా సర్వే చేస్తున్నప్పటికి ఇటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అటు డిప్యూటీ ఎంపీడీవో కనీసం పట్టించుకోవడం లేదు. మండల కేంద్రంలో నేటికీ సర్వే పూర్తి కాలేదంటే మిగిలిన గ్రామాల్లో ఎలా ఉందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని పలువురు అంటున్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సకాలంలో పూర్తి చేయించడంలో ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవో విఫలమయ్యారని చెప్పాలి. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను సకాలంలో పూర్తి చేయించాల్సిన ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవో సర్వే సిబ్బందికి మేము న్నామంటూ పరోక్షంగా భరోసా ఇస్తూ సకాలంలో సర్వే పూర్తికి అడ్డంకిగా తయారయ్యారన్న విమ ర్శలు వినబడుతున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను పారదర్శకంగా అందిం చేందుకు ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీ ల్లో చేపడుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నేటికీ పూర్తి కాలేదంటే మండల అధికారుల నిర్లక్ష్యం ఎలా ఉందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్ప టికైనా జిల్లా అధికారులు పట్టించు కుని మండల అధికారుల నిర్లక్ష్యంపై తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు డిమాంతడ్ చేస్తున్నారు.

## మహిళా సాధికారతకు 'మీనీ జాగ్రి' ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం



**బాడంగి, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** మండలంలోని డొంకినివలస ఎత్తు బ్రిడ్జ్ సమీపంలో గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీలో మహిళా సాధికారతకు దోహదపడేమహిళా సాధికారతకు 'మీనీ జాగ్రి' ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం శుక్రవారం ప్రారంభించారు. రైతుల జట్టు కేబీయుపి లిమిటెడ్ ఆధ్వర్యంలో, నాబార్డ్ జనరల్ మేనేజర్ డాక్టర్ కె.వి.ఎస్. ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలు సంఘటితంగా పనిచేస్తే ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడతారని తెలిపారు అండర్ ప్రీమియం స్కీం ఫైనాన్స్ బై ఏపీ సి ఓ బి మరియు డి సి సి బి నాబార్డ్ వారి ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ ప్రాజెక్టు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. బీఎండబ్ల్యూఎస్ సీఈఓ ఎల్.శాంతి మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం, ఆదాయ వనరుల పెంపుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి జగన్నాథరావు నాబార్డ్ డీజీఎం శ్రీనివాస్ రైతుల జట్టు సీఈవో వై,లక్ష్మి,టిడిపి మండల అద్యక్షులు తెంటు రవి బాబు రైతుల జట్టు యఫ్ పి ఓ ఎల్ ఈశ్వరరావు మరియు పలువురు అధికారులు మహిళా సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం




**విజయనగరం, మేజర్ న్యూస్ :** విజయనగరం పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ దశల వారీ ఉద్యమాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు శుక్రవారం స్థానిక కోట జంక్షన్ వద్ద ఉన్న డిసిసిబి బ్యాంక్ ఎదురుగా పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి కామేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పి ఎసిఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దశల వారీ నిరసన కార్యక్రమాలను చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. రైతుల అభివృద్ధి కోసం గత 30, 40 సంవత్సరాలుగా పిఎసిఎస్ లలో ఉద్యోగులుగా పనిచేస్తున్న వీరికి న్యాయం చేయాలన్నారు. ఉద్యోగులందరికీ వెంటనే జీవో నెంబర్ 36 అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మధ్యంతర భృతి వెంటనే ఇవ్వాలన్నారు. రైతుల రుణాలను ఉద్యోగుల ద్వారానే ఇవ్వాలన్నారు. విజయనగరం డిసిసిబి పరిధిలోగల 95 పీఏసీఎస్ లలో ఉన్న 350 మంది ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఉద్యోగులకు ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలని, సర్వీసులో మరణించిన ప్రతి ఉద్యోగికి 20 లక్షల రూపాయల వరకు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ కల్పించాలన్నారు. 2019 తరువాత సంఘాలలో చేరిన ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలన్నారు. సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ వేధింపు ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్ సత్యారావు, జనరల్ సెక్రెటరీ బి రాము నాయుడు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ డి నారాయణరావు, ట్రెజరర్ ఏవి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒ గిరిబాబు, ఆర్ వి నాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్ బాబా దర్బార్‌లో రంజాన్ దో దిన్ ఇఫ్తార్ విందు..!



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం బాబామెట్ట హజరత్ ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ లో ముతవల్లి డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) ఆధ్వర్యంలో దో దిన్ ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కఠోరమైన ఉపవాస దీక్షలను ఆచరించడం రంజాన్ లో గల ఆధ్యాత్మిక విశిష్టత. సూర్యాస్తమయం తర్వాత ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షను విరమిస్తారు. ప్రతీ ఏటా ఖాదర్ బాబా దర్గార్ షరీఫ్ లో జరిగే ఈ ఇఫ్తార్ విందులో అధిక సంఖ్యలో ఉపవాసకులు పాల్గొని ఇఫ్తార్ ను స్వీకరిస్తూ ఉంటారు. రెండో రోజు ఇఫ్తార్ విందును ఖలీల్ బాబు తనయుడు ముహమ్మద్ అహ్మద్ బాబు తన చేతుల మీదుగా అందించారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు క్రాష్ ప్రోగ్రాం

**క్రాస్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఎంపీడీవో పైడితల్లి, ఏఈ గౌరీశంకర్రావు**




**గరుగుబిల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** ప్రస్తుత వేసవి కాలంలో గ్రామ పంచా యతీల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో క్రాస్ ప్రోగ్రాశీ నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు సంబంధించి నిర్వహించ నున్న క్రాష్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైడితల్లి మాట్లాడుతూ ఆయా గ్రామపంచాయతీల్లో పూర్తిస్థాయిలో మంచినీటి బోరు బావులను మెరుగు పరచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన సామాగ్రిని మండల పరిషత్తుకు మంజూరైన నిధులతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. మండల ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ గోపి గౌరీశంక ర్రావు మాట్లాడుతూ మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీలలో క్రాష్ ప్రోగ్రాం నిర్వహణకు సంబం ధించి ముందుగా నిర్ణయించిన తేదీలలో బోరు బావులను మరమ్మత్తులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, కార్యాలయ సిబ్బంది ఎన్ కులశేఖర్, బెంకిలి శ్రీనివాసరావు, నెల్లి ఈశ్వరరావు, గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్, గంట విజయలక్ష్మి,దాకోజు సూర్యప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో సెంచూరియన్ విద్యార్థినికి కాంస్య పతకం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** ఇటీవల ఉత్తర ప్రదేశ్ లోని మోదీ నగర్‌లో నిర్వ హించిన జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో సెంచూరియన్ విశ్వవిద్యాలయం బీబీఏ విద్యార్థి వకీల్ సహస్ర కాంస్య పతకం సాధించింది. యూతో లెవెల్ 77 కిలోల విభాగంలో స్నాచ్‌లో 79 కిలోలు, క్లీన్ అండ్ జర్క్ లో 102 కిలోలు కలిపి మొత్తం 181 కిలోలు బరువు ఎత్తి ఈ పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చినందుకు ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్. రావు, చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ పల్లవి, విజేత సహస్రకు కోచ్ అర్జున్‌కు అభినందనలు తెలిపారు.

## మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**లక్క వరపు కోట ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండలం లోని పలు గ్రామాలకు శనివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 13 వరకు విద్యుత్ మరమ్మత్తు కారణం గా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది అని ఎల్ కోట ఏ ఈ రామారావు తెలిపారు. జి.సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ ఆపరేషన్/విజయనగరం రూరల్ వారి ఆదేశాల మేరకు చెట్టు కొమ్మలు తొలగించడం మరియు కొత్త లైన్స్ 11కెవి గనివాడ ఫీడర్ మల్లీవీడు సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతుంది,అని కావున 11కేవీ . గనివాడ ఫీడరు పై ఉన్నటువంటి విల్లెజ్ లకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది అని దీనివలన గనివాడ,రంగాపురం, దాసుళ్లపాలెం, వేచలపు వాణిపాలెం,జమ్మదేవిపేట మరియు గేడాలవాణిపాలెం గ్రామాలకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు ఏ ఈ తెలిపారు ప్రజలు అందరికి అంతరాయం కలుగును కావున సహకరించాలని ఏ ఈ తెలిపారు.

# రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె బాటలో పీఏసీఎస్ ఉద్యోగులు

**– రేపటి నుండి విశాఖ జిల్లాలో ఉధృతం కానున్న ఆందోళనలు**



**అచ్చుతాపురం యలమంచిలి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ ల సాధన కోసం పోరుబాట పట్టారని ఆర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఫిబ్రవరి 16 నుండి ప్రారంభమైన నిరవధిక సమ్మె ప్రస్తుతం ఉదృతంగా కొనసాగుతుందని అన్నారు. ఈ క్రమంలో విశాఖపట్నం జిల్లాలోని వివిధ బ్రాంచీల పరిధిలో సమ్మెను విజయవంతం చేసేందుకు సహకార సంఘాల ఉద్యోగుల జేఏసీ కార్యాచరణను ప్రకటించిందని తెలిపారు. డిసిసిబి బ్రాంచ్ ల వద్ద ఇప్పటికే నిరసనలు విజయవంతంగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో సమ్మెను మరింత ముమ్మరం చేయాలని ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయని అన్నారు. ఇందులో భాగంగా ఆయా బ్రాంచ్ పరిధిలోని సంఘాల ఉద్యోగులు, అధ్యక్షులు, రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఫిబ్రవరి 20న చోడవరం బ్రాంచ్ పరిధిలో, 21న కె.కోటపాడు, దేవరపల్లి, సబ్బవరం, పెందుర్తి బ్రాంచ్ల వద్ద ఆందోళనలు నిర్వహించిన ఉన్నామని తెలిపారు. వచ్చే వారం కూడా ఈ నిరసనలు కొనసాగుతాయని, ఫిబ్రవరి 235 నర్సీపట్నం, కోటవురట్ల, రావికమతం బ్రాంచ్ల వద్ద, 245 పాయకరావుపేట, అడ్డరోడ్డు, అచ్యుతాపురం, యలమంచిలి బ్రాంచ్ వద్ద భారీ ఎత్తున సమ్మె చేపట్టనున్నారు. ఫిబ్రవరి 25న మాడుగుల బ్రాంచ్ వద్ద నిరసనలు జరగనున్నాయని, అప్పటికీ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాని పక్షంలో, ఫిబ్రవరి 255 తేదీ నుండి విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా 'ఆమరణ నిరాహార దీక్షలు' ప్రారంభించనున్నట్లు జేఏసీ నేతలు హెచ్చరించారు. ఈ పోరాటంలో పాలకవర్గ సభ్యులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విశాఖపట్నం సహకార ఉద్యోగుల పరపతి సంఘం విజ్ఞప్తి చేస్తోందని తెలిపారు.

## నోటీసులను వెనక్కి తీసుకోవాలి

**– ఆర్డీవోకు పంచదార్ల రైతులు వినతి**



**రాంబిల్లి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** పంచదార్లలోని డిపట్టా భూములు తీసుకొనేందుకు రెవెన్యూ అధికారు లు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని గురువా రం దళిత రైతులు అడ్డురోడ్డులోని ఆర్డీవో కార్యాలయ ఆ ధికారులకు అప్పీలు పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా దళిత రైతులు మాట్లాడుత ప్రభుత్వం ఇచ్చిన డిప ట్టా భూముల్లో పంటలు పండించుకుంటూ జీవనోపాధి పొందు తున్నామన్నారు. ఈ భూములను కృష్ణంపా లెం. సీతపాలెం ఎస్ఈ జడ్ నిర్వాసితులకు ఆ మా భూములు తీసుకొనేందుకు అధికారులు ప్రయత్నా లు చేస్తున్నారన్నారు. ఈ భూములు ప్రభుత్వం తీసుకుం టే కుటుంబాలతో రోడ్డున పడతామని దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన నో టీసులను వెనక్కి తీసుకొనేలా ఆర్డీవో చర్యలు తీసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఆబ ద్ధం, అప్పారావు, రాజు, రైతులు పాల్గొన్నారు. ర్ఆర్ కాలనీ ఏర్పాటుకు అడ్డురోడ్డు ఆర్టీఓ కార్యాలయంలో అధికారికి అప్పీలు పత్రాన్ని అందజేస్తున్న రైతులు

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**: ఎస్సై సుధాకర్**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అచ్యుతాపురం ఎస్సై సుధాకర్ రావు అన్నారు. శు క్రవారం పూడిమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్స్ హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్ద న్నారు. అవగా డ్రగ్స్ అలవాటుగా మారితే వారి జీవితాలు నాశనం అవుతా యన్నారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన, వాడకానికి ప్రేరేపించిన వెంటనే 100 నంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. విద్యార్థుల చేత ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయిం చడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు లాలం చందు

**– 75వ సారి రక్తదానం – చిరంజీవి పెళ్లిరోజున సేవా సందేశం... యువతకు ప్రేరణగా!**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మానవత్వమే మహోన్నతమని ఆచరణలో చూపిస్తూ జనసేన నాయకుడు లాలం చందు 75వ సారి రక్తదానం చేశారు. మెగాస్టార్ చిరంజీవి పెళ్లిరోజు సందర్భంగా హైదరాబాద్ చిరంజీవి బ్లడ్ బ్యాంకులో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం అనంతరం జనసేన నాయకుడు లాలం చందు మాట్లాడారు. ప్రాణాలను నిలబెట్టేది డబ్బు కాదు... రక్తమే. ఒక యూనిట్ రక్తం అత్యవసర సమయంలో ఒక కుటుంబానికి ఆశాకిరణంగా మారుతుందన్నారు. అందుకే ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయడం తన కర్తవ్యంగా భావించాలి," అని అన్నారు. అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రమాదాలు, ప్రసూతి సందర్భాల్లో రక్తం కొరత తీవ్రంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఇంకా రక్తదానం పై అపోహలు ఉన్నాయని, అవగాహన పెంపొందితే మరింత మంది ముందుకు వస్తారని తెలిపారు. మెగా ఫ్యామిలీ అభిమానులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని చందు పిలుపునిచ్చారు. ఇప్పటికే 75 సార్లు రక్తదానం చేయడం ద్వారా లాలం చందు అరుదైన సేవా చరిత్ర సృష్టించారు. కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు, అభిమానులు ఆయనను అభినందించారు. రక్తదానం ద్వారా సమాజానికి అవసరమైన అత్యంత విలువైన సహాయం అందించవచ్చని, ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అభిప్రాయపడ్డారు. రక్తదానంపై మరింత చైతన్యం కలిగించేలా యువత ముందుకు వచ్చి స్వచ్ఛంద రక్తదాతలుగా నమోదు కావాలని లాలం చందు పిలుపునిచ్చారు.

## ఆరు లక్షలు నిధులతో సిసి రోడ్లు పనులు ప్రారంభం



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** కూటమి నాయకులు ఆశీస్సులు తో అచ్చుతాపురం మండలం ఆవరాజాం పంచాయతీ లో జేపీ అగ్రహారం గ్రామం లో నూకరాజు షాప్ వద్ద నుండి సంజీవ్ ఇంటి కి వెళ్ళు మార్గం లో సుమారు ఆరు లక్షలు రూపాయలు నిధులు తో సిమెంట్ రోడ్డు పని ప్రారంభించి వేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో సర్పంచ్ నానజీ వైస్ సర్పంచ్ సత్తిబాబు బండి అప్పారావు ఆవ సోమవారం తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కోలా మహేష్, పి శివ అప్పారావు కె అప్పారావు శివ మని మాజీ సర్పంచ్ సూరిబాబు ఇ శ్రీను కె రమేష్ వెంకన్న అప్పారావు పైడిరాజు అప్పలరాజు రాజేష్ రాజు కొట్టి మరియు సచివాలయం ఇంజనీర్ గౌస్ మహమ్మాద్ గారు పాల్గొన్నారు

## మునగపాక ఇందిరమ్మ కాలనీ లో సిమెంటు రోడ్డుకు భూమి పూజ



**మునగపాక, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ఇందిరమ్మ కాలనీలో వర్షాకాలంలో బురదమయంతో కాలనీవాసులు పలు ఇబ్బందులు పడడంతో, కూటమి నాయకులు సమస్యను స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వద్దకు తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి ఎనర్జీఎస్ నిధుల ద్వారా 25 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఆదేశాల మేరకు జనసేన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, పెంటకోట విజయ్ చేతుల మీదుగా శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు, కాండ్రేగుల సంధ్య పరదేశి రావు, ఆడారి గణేష్, రంగాల సరస్వతి, సూరిశెట్టి అప్పలనాయుడు, బి శెట్టి సూరప్పారావు కారుకొండ కాశి, ఎలక రవి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డుకు భూమి పూజ



**మునగపాక, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీటీసీ నిధులు మరియు పంచాయతీ నిధులతో కలిపి మూడు లక్షల రూపాయలు సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువకు శుక్రవారం భూమి పూజ సర్పంచ్ దిమ్మల అప్పారావు, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీ బి గణేష్ ,చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునగపాక గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలందరూ సహకరిస్తున్నందున ఈ అభివృద్ధి సాధ్యం అవుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పరశురాం, ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు, గ్రామ పెద్దలు ఆడారి కాశి బాబు, ఆడారి అచ్చి నాయుడు, కోనపల్లి రామ మోహన్ రావు, వెలగ శ్రీనివాసరావు, వెలగా గోపి,సూరిశెట్టి అప్పలనాయుడు, పిల్లి అప్పారావు ఎలక రవి, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల డైరీ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ




**అనకాపల్లి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజెఎఫ్) డైరీని శుక్రవారం అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా ఆవిష్కరించారు. డైరీని పరిశీలించి అన్ని జిల్లాలకు చెందిన పాత్రికేయుల వివరాలతో ముద్రించిన ఈ డైరీ అందరికీ ఉపయోగపడుతుందని ప్రశంసించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జి. మోహన్, ఎలమంచిలి సీఐ ధనుంజయ్, మునగపాక ఎస్ ఐ ప్రసాదరావు, యూనియన్ ప్రతినిధులు ఎస్.కె. భాషా, పి. రామారావు, పి. నాగశ్రీను, శేఖర్, గణేష్, గంగాధర్, సతీష్, నాగు, సురేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల గురించి తెలుసుకోవడం వృక్షశాస్త్ర విద్యార్థుల ప్రథమ కర్తవ్యం

## – వృక్షశాస్త్ర విభాగంలో రెండు రోజుల వర్క్షాప్ ప్రారంభం




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మొక్కలకు సంబంధించిన సంపూర్ణ జ్ఞానాన్ని పొందడమే వృక్షశాస్త్ర విద్యర్థుల ప్రథమ కర్తవ్యమని శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం వృక్షవాస్త్ర ఆచార్యులు బి.రవి ప్రసాదరావు అన్నారు. ఏయూ వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్షాప్ మొక్కల గుర్తింపు, ప్రచారం–హెర్బేరియం నిర్వహణపై ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అరుదైన, అంతరించిపోతున్న జాతులను సంరక్షించడం, పునరుద్ధరించడం ఎంతో అవసరమన్నారు. విలువైన, ఆరుదైన వృక్ష జాతులను, సంపదను, జ్ఞానాన్ని భవిష్యత్ తరాలను అందించే అవసరం నేటితరం యువతపై ఉందన్నారు. అద్భుతమైన వర్గీకరణను రూపొందించడానికి టాక్సోనమీ నేడు మాలిక్యులర్ డేటాను ఉపయోగిస్తోందని చెప్పారు. ఈ వర్క్షాప్ వృక్షశాస్త్రంలోని అత్యంత ముఖ్యమైన అంశాలను వివరిస్తుందన్నారు. ప్రత్యేక అతిథి సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు మాట్లాడుతూ ఆకుపచ్చని పరిసరాలు మానవుల ఒత్తిడిని తగ్గిస్తాయన్నారు. పర్యావరణ సమతుల్యత ఎంతో ప్రధానమన్నారు. జీవ వైవిధ్యతను మనం ప్రోత్సహించాలన్నారు. మనం తీసుకునే ఆహారం, వాతావరణం, కాలుష్యం వంటివి మానవ ఆరోగ్యాన్ని, పునరుత్పత్తి, భవిష్యత్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయన్నారు. రసాయన రహిత ఆహారాన్ని తీసుకోవడానికి, పండించడానికి కృషి చేయాలని సూచించారు. భారతీయ సాంప్రదాయ వైద్య విధనాలైన సిద్ధ, ఆయుర్వేద విధానాలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవన్నారు. మన చుట్టూ ఉన్న అనేక మెక్కలు, వృక్షాలు ఎన్నో ఔషధ విలువలు కలిగి అనేర వ్యాధులను నయం చేస్తున్నాయని ఉదాహరణలతో వివరించారు. మానవ జీవన ప్రమాణాలు పెరగాలంటే మంచి వాతావరణం, రసాయన రహిత ఆహారం అవసరమన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఎస్.బి పడాల్ రెండు రోజుల పత్యక్ష శిక్షణ కార్యక్రమం వివరాలు వెల్లడించారు. విద్యార్థులకు, పరిశోదకులకు మెక్కలు, హెర్బేరియం ప్రాముఖ్యత, గుర్తించడం, సంరక్షించడంపై సమగ్ర అవగాహన కల్పిస్తామన్నారు. అరుదైన అంతరిచే ప్రమాదంలో ఉన్న మెక్కలను సంరక్షించే విధంగా కృషిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య డి.సంద్య దీపికి ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు బి.సుజాత, పి.కె. రత్నకుమార్, డాక్టర్ బలరామ స్వామి యాదవ్, డాక్టర్ జె.ప్రకాష రావు, విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం.వెంకయ్య, ఆచార్య టి.వి.వి.ఎస్.ఆర్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 20 వినతులు

## - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 20 వినతులు స్వీకరించినట్టు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించ్టదుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 20 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 01, మధురవాడ జోన్ కు 02, ఈస్ట్ జోన్ కు 02, సౌత్ జోన్ కు 03, నార్త్ జోన్ కు 06, పెందుర్తి జోన్ కు 01, అగనంపూడి జోన్ కు 01, గాజువాక జోన్ కు 04 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# పార్టీ సిద్ధాంతాలుకు కట్టుబడి ఉండాలని పిలుపు ఇచ్చిన మాజీ గ్రంధాలయ చైర్మన్



**ఆనందపురం, పిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పిలుపుతో మాజీ గ్రంధాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు ఆధ్వర్యంలో శుక్ర వారం నాడు గొట్టిపల్లి పంచాయతీ వైసిపి పార్టీ కమిటీ నియామకాలుకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కి ఇల్లాపు వెంకట్ జగన్ అధ్యక్షత వహించారు.కార్యక్రమం లో భాగంగా మణి శంకర్ నాయుడు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ కి రాజీనామా చేసి వైసిపి పార్టీ 2011 వ సం లో సంస్థాగతం గా జగన్ మోహన్ రెడ్డి వైసిపి పార్టీ స్థాపించి పార్టీ నిర్మాణ క్రమములో భాగంగా పలు రకాల అనుబంధ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగింది.కమిటీలలో రాష్ట్ర స్థాయి నుంచి చూసుకుంటే అన్నింటి కంటే అత్యంత కీలకమైన స్థాయి గ్రామ కమిటీ అని అన్నారు.పార్టీ బలోపేతం దృష్టిలో ఉంచుకుని రాబోయే ఎన్నికల్లో గెలుపే కీలకంగా మారాలని ఉద్దేశంతో అహర్నిశలు కష్టపడి పని చేసే వారికే ప్రాధాన్యత ఇస్తూ మన గొట్టిపల్లి పంచాయతీ లో కమిటీలు వేయడం జరిగింది అని మాజీ గ్రంధాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు అన్నారు.అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు మాట్లాడుతూ దేశానికి సైనికుడు సమాజానికి పోలీసు ఎటువంటి వారో పార్టీ కోసం కమిటీ లలో నియమించబడిన వారు అటువంటి వారే అని అన్నారు.పదవి ని అలంకారం గా కాకుండా బాధ్యత గా పరిగణిస్తూ కష్టపడి పని ప్రతీ ఒక్కరికీ పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ గంటా జగదీశ్వర్రావు,యంపిటిసి దొంతల కనకరాజు, విశాఖ జిల్లా యువజన విభాగం మాజీ ప్రదాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్,ఉప సర్పంచ్ బుత్తల రమణ,మాజీ ఉప సర్పంచ్ దొంతల రామారావు,సీనియర్ నాయకులు చిప్పాడ శ్రీనివాసరావు,కేశన నగెష్, తదితరులు పాల్గొన్నారు.

# కోట నరవ హైస్కూల్లో ప్రామిస్ ఫర్ క్లీన్ వైజాగ్

## – జీవీఎంసీ అదనపు కమీషనర్ పి. నల్లనయ్య




**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** పరిశుభ్రతపై విద్యార్థులలో అవగాహన కార్యక్రమాలు కల్పించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ పెందుర్తి జోన్ 88వ వార్డు పరిధిలోని కోటనరవ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రామిస్ ఫర్ క్లీన్ వైజాగ్ కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రజారోగ్య సిబ్బందిచే నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యత, వ్యర్థాలను తడి పొడి చెత్తగా వేరుచేసి డస్ట్ బిన్ లో వేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. పాఠశాల ఆవరణలో వ్యర్థాలు వేయకుండా పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా తమ నివాసాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు దోహద పడుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో పరిశుభ్రతపై బాధ్యతా భావం పెంపొందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. అనంతరం పరిశుభ్రమైన విశాఖ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారన్నారు. తదుపరి క్లీన్ వైజాగ్ అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరిశుభ్రతపై తమ ఆలోచనలకు అనుగుణంగా విద్యార్థులు చిత్రాలను గీసి ప్రదర్శించారన్నారు. అలాగే క్లీన్ వైజాగ్ సందేశం తో ఏర్పాటు చేసిన సైన్ బోర్డుపై చేతి ముద్రలు వేసి పరిశుభ్రత వైజాగ్ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కోట నరవ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో శాంతి స్వరూప్ భట్నాగర్ 132వ జయంతి



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20, మేజంన్యూస్:** సమాజహితానికి విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు ఉపయోగపడాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ పేర్కొన్నారు. సర్ శాంతి స్వరూప్ భట్నాగర్ 132వ జయంతి సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లోని భట్నాగర్ ప్రయోగశాలల వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, రామన్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ (బెంగళూరు) శాస్త్రవేత్త ప్రొఫెసర్ అవినాష్ అనంత్ దేశపాండేలతో కలసి ప్రొఫెసర్ అనంతరామకృష్ణ సర్ శాంతి స్వరూప్ భట్నాగర్ విగ్రహనికి నివాళులర్పించారు. భారత దేశం విజ్ఞాన శాస్త్ర రంగంలో అభివృ ద్ధి చెందడానికి సర్ శాంతి స్వరూప్ భట్నాగర్ వంటి పరిశోధకుల దూరదుష్ఠి కారణంఅన్నారు. విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలు సామాన్యులకు చేరాలన్నారు. శాంతి స్వరూప్ భట్నాగర్‌ను సైన్స్ విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిమా సునీల్ దధిచి, భౌతిక శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ చందూ కవిత, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్, గణిత శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ వి.శిరీష పాల్గొని తమ విభాగాలలో జరుగుతున్న పరిశోధనల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అవినాష్ అనంత్ దేశపాండే మాట్లాడుతూ కాస్మిక్ కాంతి శాస్త్ర విశేషాలను వివరించారు. గీతం సైన్స్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చి స్కాలర్స్ తదితరులు పాల్గొని శాంతి స్వరూప్ భట్నాగర్ విగ్రహనికి నివాళులు అర్పించారు.

## వాడ్రాపల్లి స్మశాన వాటిక రోడ్డునకు భూమి పూజ



**మునగపాక, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మండలం లో వాడ్రాపల్లి గ్రామం లో స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల తో ఐదు కులస్తుల సంబంధించిన స్మశాన వాటిక రోడ్డు ను శుక్రవారం మల్ల రాజేష్ భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మల్ల రాజేష్ మాట్లాడుతూ ఇది మరవలేని రోజని మన శాసనసభ్యులు సుందర విజయకుమార్ ఆశీస్సులతో ఈ రోడ్డు ప్రారంభించడం జరిగినదని ఈ రోడ్డు పూర్తవడం పట్ల ఐదు కులాలకి ఎంతో మేలు జరుగు తుందని మల్ల రాజేష్ ఈ రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాండ్రేగుల నూక అప్పారావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ గుబ్బల సత్యనారాయణ, షేక్ సైదులు, మద్దాల నర్సింగ్ రావు , తురాయి మోహన్ , మల్ల ప్రసాద్, మల్ల తులసి, షేక్ కాశి, తదితరులు పాల్గొన్నారు.

## అరబు పాలెంలో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన



**మునగపాక, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మండలంలో అరబు పాలెం గ్రామంలో పది లక్షల నలభై వేలు నిధులు ఎనర్జీ ఎస్ గ్రాంట్ కింద సీసి రోడ్ కు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో జనసేన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, పెంటకోట విజయ్ చేతుల మీదుగా శుక్రవారం భూమి పూజ నిర్వహించారు, సర్పంచ్ బొడ్డెడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ బొడ్డెడ హైమావతి, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆడారి యోగేశ్వరరావు, కొయిలాడ గంగాధర్, ఎల్లపు సంతోష్ కుమార్, దొడ్డి బుజ్జి, ఆడారి శ్రీను క్లస్టర్ ఇంచార్జ్ కాండ్రేగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ థియేటర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ లో హై డెఫిషియన్సీ కెమెరాలు ఏర్పాటు

**పాయంకరావుపేట, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట గౌతమ్ థియేటర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ లో నాలుగు హై డెఫిషియన్సీ కెమెరాలను శు క్రవారం పోలీసులు ఏర్పాటు చేశారు. గౌతమ్ థియేటర్ జంక్షన్ లో ఇటీవల కాలంలో రద్దీ బాగా పెరిగిన నేపథ్యంలో అలాగే తునికి, హైవేకి, పాయకరావుపేట టౌన్ కు ఈ జంక్షన్ ప్రధానంగా మారడంతో పోలీసులు ఈ జంక్షన్ ను హాట్స్పాట్ గా గుర్తించి కెమెరాలు ఏర్పాటు చేశారు.



## వైద్య సేవలపై జిల్లా టాస్క్ ఫోర్స్ టీం సమీక్ష



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మాతా శిశు మరణాల నివారణ లక్షంగా వైద్య సిబ్బంది పనిచేయాలని అనకాపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ ప్రధాన అధికారిణి డా. జె.ప్రశాంతి ఆదేశించారు. ముఖ్యంగా పిల్లలు,గర్భిణీలు,బాలింత లలో రక్తహీనత లేకుండా చూడాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ బృందంలోని జిల్లా గణాశీకాధికారి రామచందరావు, డిపిఓ జగదీశ్, జనార్ధన్ తో కూడిన బృందం హరిపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల చీమలాపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించారు.ఆర్ సి హెచ్ లో గర్భిణీ స్త్రీలు పిల్లల నమోదు లక్ష్యాన్ని సాధించాలని, చిన్న వయసులో గర్భిణీలు నమోదు అవ్వకుండా చూడాలని, గర్భిణీలలో హైరిస్క్ వారిని గుర్తించి తగిన చికిత్స అందేటట్లు చూడాలని, ప్రతి ఒక్కరికి అభ ఐడి అయ్యేటట్లు చూడాలని, సంక్రమణ, అసంక్రమణ వ్యాధుల సర్వే జరుగుతున్న తీరును, గర్భిణీ,పిల్లల సేవలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదైన వివరాలను పరిశీలించారు. విలేజి హెల్త్ క్లినిక్ లో క్షేత్రస్థాయి వైద్య రికార్డులు పరిశీలించి ధ్రువీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రామలక్ష్మి , సిబ్బంది గాయత్రి,జ్యోతి,నాగజ్యోతి, జోత్స్న, నాగలక్ష్మి, దేవుడమ్మ సుధ,పద్మ, గుణలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే యు. వి. రమణ మూర్తి రాజు కన్నబాబు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం ఎస్ ఇ జడ్ కాలనీ దిబ్బపాలెం గ్రామ వాస్తవ్యులు గాడి గణేష్ కుమార్తె వివాహం సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) ఎలమంచిలి మండలం పోతిరెడ్డి పాలెం శివారు రామభద్రపురం గ్రామంలో వరుడి ఇంటి వద్ద నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మాజీ ఎంపీపీ బోదుపు గోవింద్, అచ్యుతాపురం మండలం పార్టీ ప్రెసిడెంట్ దేశంశెట్టి శంకర్రావు దొర, ఎలమంచిలి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుప్తా , మరియు బెజవాడ నాగేశ్వరరావు గారు,మోహన్,ఏ బి ఎల్ రాజు, సర్పంచులు కేకే రమేష్ బాబు,వాసు, నూకరాజు, నాయుడు బాబు, ఎంపీటీసీ లాలం శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జెడ్.పి.హెచ్ బాలికల ఉన్నత పాఠశాలలో క్షయ వ్యాధి పై అవగాహన సదస్సు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** క్షయ వారోత్సవాల సందర్భంగా ఈరోజు స్థానిక జెడ్.పి.హెచ్ బాలికల ఉన్నత పాఠశాలలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజాన్ని క్షయ రహితంగా మార్చడంలో విద్యార్థుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. **కార్యక్రమ విశేషాలు:** క్షయ వ్యాధి లక్షణాలు, నివారణా ఉపాయాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే వెంటనే పరీక్ష చేయించుకోవాలని, క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీని పూర్తిగా నయం చేయవచ్చని అధికారులు తెలిపారు. **పాల్గొన్న ముఖ్యులు:** ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు పాఠశాల బృందం పాల్గొన్నారు రాయ్ – సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్వైజర్) చక్రవర్తి – సీనియర్ టీబీ లాబొరేటరీ సూపర్వైజర్) రావణమ్మ – టీబీ హెల్త్ విజిటర్) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు. ఈ సందర్భంగా విద్యార్థులు టీబీ పట్ల అపోహలు వీడి, తమ గ్రామంలో ఎవరికైనా లక్షణాలు ఉంటే ఆరోగ్య కేంద్రానికి వెళ్లేలా ప్రోత్సహించాలని ఆరోగ్య సిబ్బంది పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాఠశాల హెడ్ మాస్టర్ గారు ఆరోగ్య శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు

## జనసేన పార్టీ సభ్యత్వాలు వేగవంతం చేయాలి

### – పార్టీ సమావేశంలో ఇంచార్జ్ రాంకీ



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచనలతో అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతున్న సందర్భంగా శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ అధ్యక్షతన అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో పాల్గొన్న నాయకులు అందర్నీ రాంకీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## మంగళాపురం అంగన్వాడి కేంద్ర ఆధునికీకరణకు పనులు ప్రారంభించిన జడ్పిటిసి దొండా రాంబాబు



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళాపురం అంగన్వాడి కేంద్ర అధ్వానంగా ఉందని. సరైన సదుపాయాలు లేక అంగన్వాడి కేంద్రానికి వస్తున్న వారు చాలా ఇబ్బంది పడుతున్నారని స్థానిక సర్పంచు కంటే సురేఖ వెంకట్ మరియు స్థానిక వైసిపి నాయకులు గమనించి వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి, చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ గుడివాడ అమర్నాథ్ కు వినిపించుకున్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ సానుకూలంగా స్పందించి స్థానిక జడ్పిటిసి దొండా రాంబాబు ద్వారా రూ.7.50 లక్షలు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేశారు. దీనికి సంబంధించిన పనులు ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పిటిసిల పోరం అధ్యక్షులు, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొండా రాంబాబు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడి భవనానికి ప్లాస్టింగ్స్, టైల్స్, టాయిలెట్స్, బోరు, మోటారు పంపు తదితర వంటివి ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. అనంతరం స్థానిక సర్పంచ్ మరియు వైసిపి నాయకులు జడ్పిటిసి దొండా రాంబాబును సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంటే సురేఖ వెంకట్, మరియు స్థానిక వైసీపీ నాయకులు, అంగన్వాడి టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్రాఫిక్, మాదకద్రవ్యాల నిరోధకతపై అవగాహన



**కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం శుక్రవారం కశింకోట పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కశింకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తు దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు. వేగ పరిమితులను పాటించడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని సూచించారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక, సామాజిక జీవితంపై కలిగే తీవ్రమైన దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడటం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయని, చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్ల ప్రభావానికి లోనుకాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ కె. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాల నియంత్రణ చట్టాల గురించి వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. చివరగా కళాశాల సిబ్బంది పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కార్యక్రమాన్ని ఆసక్తిగా విని, ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాల నివారణపై తమ బాధ్యతను గుర్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సిబ్బంది, సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమమే మా ధ్యేయం

**– విజయవంతంగా కొనసాగుతున్న ఎస్పీ సంపర్క్ – నేరుగా జిల్లా ఎస్.బి డీఎస్పీతో మాట్లాడిన 10 మంది సిబ్బంది**



**అనకాపల్లి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అమలులోకి వచ్చిన ఎస్పీ సంపర్క్ ఫోన్-ఇన్ కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్ స్వయంగా ఫోన్ లైన్ ద్వారా సిబ్బంది సమస్యలను ఆలకించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. నాయకత్వానికి, క్షేత్రస్థాయి సిబ్బందికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, సిబ్బంది తమ వ్యక్తిగత లేదా వృత్తిపరమైన ఇబ్బందులను ఎటువంటి సంకోచం లేకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ఈ ఎస్పీ సంపర్క్ వేదికను రూపొందించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 10 మంది సిబ్బంది ఫోన్ నంబర్ 93469 12011 ద్వారా ఎస్.బి డీఎస్పీతో మాట్లాడారు. సిబ్బంది ప్రధానంగా సర్వీస్ పరమైన పోస్టింగ్స్, బదిలీలు, సెలవులు, కుటుంబ ఆరోగ్య సమస్యలను వివరించారు. ప్రతి సమస్యను లోతుగా విశ్లేషించిన ఎస్.బి డీఎస్పీ వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ?"కానిస్టేబుల్ నుండి హోమ్ గార్డు వరకు ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించడమే మా ప్రాధాన్యత. దూర ప్రాంతాల నుండి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, సిబ్బంది తమ సమస్యలను నేరుగా ఫోన్లో పంచుకోవచ్చు అని ప్రతి సమస్యను గోప్యంగా ఉంచుతూ త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఎస్.బి డీఎస్పీ. జీ.ఆర్.ఆర్.మోహన్ ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమం ప్రతి శుక్రవారం ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ప్రతి ఫిర్యాదును డిజిటల్ రిజిస్టర్‌లో నమోదు చేసి, పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సి.హెచ్.తిలక్ బాబు, ఎస్సై ప్రసాద్, ఆఫీస్ సూపరింటెండెంట్ దేవరాజు, బీమాబాయి, ప్రేయర్ సన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల వినతులు



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను0 నియోజకవర్గం ఇంచార్జ్ భీమరిశెట్టి రామ్కి శుక్రవారం స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుంది మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు అన్నారు ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ( నానాజీ) పిఏసిఎస్ చైర్మన్ కే విజయ్ బాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొటార్ సాంబ, ఇత్తంశెట్టి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె బాబురావు,జిల్లా అధికారి ప్రతినిధి దాడి రమేష్, కోక్లస్టర్ కరణం రవి. గుర్రాల రాము, ఎద్దు శివ, తదితరులు పాల్గొన్నారు

## పూజిత పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడీలో పిల్లలకు కంచాల పంపిణీ



**పాయకరావుపేట, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పల్లి వీధి అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ చదువుతున్న పూజిత పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించారు.పూజిత తల్లిదండ్రులు రవి,వరలక్ష్మి తమ కుమార్తె చదువుతున్న అంగన్వాడి కేంద్రంలో సెక్టర్ సూపర్వైజర్ కే.లలిత,అంగన్వాడి కార్యకర్త కే.ఎన్.ఎస్. కుమారి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి వేడుకలు జరిపించారు.ఈ సందర్భంగా పూజిత పుట్టినరోజు గుర్తుగా తోటి చిన్నారులకు తినేందుకు కంచాలను సూపర్వైజర్ లలిత చేతుల మీదుగా పంపిణీ చేశారు.సూపర్వైజర్ లలిత మాట్లాడుతూ ఈ రోజుల్లో పుట్టినరోజుల కోసం వేలాది రూపాయలు అనవసరమైన ఖర్చు చేస్తున్న తరుణంలో,అంగన్వాడి కేంద్రానికి ఉపయోగపడే విధంగా కంచాలు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు.చిన్నారుల్లో సేవాభావం పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది,చిన్నారులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్వాక్రా గ్రూపులకు 1317 కోట్ల రుణాలు

**– డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ కుమారస్వామి**



**రావికమతం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో1317 కోట్ల రూపాయలు రుణాలు డ్వాక్రా గ్రూపులకు బ్యాంకుల ద్వారా మంజూరు చేసామని వెలుగు డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ (బ్యాంకు లింకేజీ ) కుమారస్వామి తెలిపారు. బ్యాంకు ద్వారా రుణాలు పొందిన డ్వాక్రా గ్రూప్ సభ్యులు ఈ మొత్తాన్ని ఏ విధంగా ఉపయోగిస్తున్నారు సర్వే చేసేందుకు ఆయన శుక్రవారం ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 10వేల 543 గ్రూపులకు 1424 కోట్ల రూపాయలు బ్యాంకు ద్వారా రుణాలు అందించాలని లక్ష్యం కాగా ఇంతవరకు 1317 కోట్లు రూపాయలు డ్వాక్రా గ్రూపులకు బ్యాంకులో మంజూరు చేశాయని తెలిపారు. మార్చి నెలాఖరాకు లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉన్నతి పథకంలో ఎస్సీ ఎస్టీ డ్వాక్రా గ్రూప్ సభ్యులకు ఈ ఏడాది 10 కోట్లు రూపాయలు రుణాలుగా అందించాలని లక్ష్యం కాగా ఇంతవరకు తొమ్మిది కోట్ల 3 లక్షల రూపాయలు 1704 మంది సభ్యులకు రుణాలు ఇచ్చేయమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఈశ్వరరావు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ప్రథమ వార్షికోత్సవం



**రావికమతం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అర్చకులు విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఉదయం ఉత్సవమూర్తికి పాలాభిషేకం చేశారు. అనంతరం సామూహిక సహస్ర కుంకుమ పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వీటి ఫలితాలు ఇంకా తెలియవలసి ఉంది.

# ఆధ్యాత్మిక ఆలోచన అద్భుతం



**నరసన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**నరసన్నపేట మండలం యారబాడు గ్రామంలో శ్రీ శ్రీ రామాలయ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక ఆలోచనతో గ్రామస్తులు నిర్మించిన రామాలయం అద్భుతమని, ఉమ్మడి నిన్న ఎంతో చేపట్టిన కార్యక్రమం అత్యంత విజయవంతం అవుతుందని గ్రామస్తులు నిరూపించారని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉమ్మడి ప్రయోజనాలు సాధించేందుకు గ్రామస్తులంతా ఏకతాటిపై ఆధ్యాత్మిక పరివర్తనతో ముందుకు సాగాలని బలగ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ , సారవకోట పిఎసియస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు జనసైనికులు వేణు, శ్రీధర్,సత్య, అసిరినాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆమదాలవలస కోర్టు ఏజీపీగా వరహానరసింహులు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ న్యాయవాది(ఏజీపీ) గా సీనియర్ న్యాయవాది పైడి వరహానరసింహులును నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేసింది. న్యాయవాది పైడి వరహానరసింహులు 36 సంవత్సరాలుగా న్యాయవాదిగా సేవలు అందజేస్తూ, సివిల్, క్రిమినల్ కేసుల్లో పట్టున్న న్యాయవాదిగా గుర్తింపు పొందారు. ఎస్బిఐ, యూనియన్ బ్యాంకుల న్యాయ సలహాలదారునిగా ప్రస్తుతం సేవలందిస్తున్నారు. ఈయన ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేశారు. ఈయన స్వగ్రామం ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామం కావడంతో వృత్తిరీత్యా ఆమదాలవలస పట్టణంలో స్థిరపడ్డారు. ఈయన చేసిన సేవలకు గాను ప్రభుత్వం గుర్తించి ఏజీపీగా నియమించారు. న్యాయవాది వరహానరసింహులు ఏజీపీగా నియామకానికి కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఏజీపీగా వరాహనరసింహులు నియామకం పట్ల సీనియర్ న్యాయవాదులు సాదు ధనుంజయరావు, చాపర రమేష్, తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని గీత, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి భాయ్, హనుమంతు ప్రసాదరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నపు సత్యనారాయణ, న్యాయవాదులు బి. సీతారాం, జి. ప్రభాకరరావు, బొనిగి రమణ, తమ్మినేని అన్నంనాయుడు, సీపాన గోవిందరావు, సనపల ప్రసాదరావు తో పాటు పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలియజేశారు.

## పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



**నరసన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**నరసన్నపేట మండల ఎంఈఓ లు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలి నాయుడు, రెడ్డికి పేట, నారాయణ వలస, నరసింగపల్లి ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం పరిశీలించారు. విద్యార్థుల జి ఎఫ్ ఎల్ ఎన్ రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించాలని, అవసరమైతే తాము కూడా ఇంటింటి ప్రచారంలో పాల్గొంటామని ఎంఈఓలు అన్నారు. తల్లిదండ్రులతో నిరంతరము సమావేశాలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రగతిని వివరించాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అందించే తీరును, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.

# ఎమ్మెల్యే వ్యాఖ్యలు పచ్చి అబద్ధం



**నరసన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్** : అసెంబ్లీ వేదికగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నియోజకవర్గ పాఠశాలలపై చేసిన వ్యాఖ్యలను ఎంపీపీ ఆరంగి మురళీధర్ తీవ్రంగా ఖండించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని 90 శాతం పాఠశాలలను 'నాడు-నేడు' ద్వారా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాజకీయ ఉనికి కోసమే ఎమ్మెల్యే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, రెండు విడతల్లో దాదాపు రూ. 77.35 కోట్ల భారీ నిధులతో నియోజకవర్గంలో పాఠశాలల రూపురేఖలు మార్చిన విషయం ప్రజలందరికీ తెలుసని మురళీధర్ గుర్తు చేశారు.ఎమ్మెల్యే తన సొంత గ్రామమైన మబగాంలోని పాఠశాలను ఒక్కసారి పరిశీలిస్తే గత ప్రభుత్వ అభివృద్ధి కనిపిస్తుందని మురళీధర్ ఎద్దేవా చేశారు. అలాగే మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ మాట్లాడుతూ గతంలో మూతపడిన అనేక పాఠశాలలను జగనన్న ప్రభుత్వం, దాసన్న నాయకత్వంలో తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించామని ధీమా వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో జరిగిన అభివృద్ధిని కళ్ళముందు ఉంచుకుని, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అసెంబ్లీలో తప్పుడు నివేదికలు, అసత్యపు ప్రేలాపనలు ఇవ్వడం తగదని ఆయన హితవు పలికారు. ఈ సమావేశం లో రాష్ట్ర పొందర కూరాకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కేసిహెచ్ గుప్తా, సర్పంచ్ బురల్లి శంకర్, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, రావాడ అప్పన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి దుష్ప్రచారం తగదు



**నరసన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:** నరసన్నపేట మాజీ సర్పంచ్, టిడిపి పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు వైయస్సార్సీపి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా వైయస్ఆర్సీపీ నెవ్వరు ఎగైన్, ఎన్డీఏ కూటమి వన్స్ అగైన్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. యువ నాయకులు నారా లోకేష్ కొలంబో పర్యటనపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను చిట్టిబాబు తప్పు పట్టారు. సొంత ఖర్చులతో క్రికెట్ మ్యాచ్ ను చూసేందుకు లోకేష్ హాజరయ్యారని, ప్రభుత్వ సొమ్ము వినియోగించలేదని, జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలని సూచించారు. విశాఖ నగరం అభివృద్ధిపై గూగుల్ సీఈఓ వ్యాఖ్యలను వైసీపీ నేతలు తెలుసుకోవాలని హితవు పలికారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు పరిశ్రమ అధినేతలు భయపడే వారిని నేడు వైజాగ్ వంటి నగరాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో రావడం, నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించడం ఇందుకు నిదర్శనం అన్నారు. హెరిటేజ్ 30 సంవత్సరాలుగా ప్రజావిశ్వాసాన్ని పొందిన పాల ఉత్పత్తులను అమ్మకం సాగిస్తున్న సంస్థఅని దానికి బోలో బాబా డైరీ కి ఎటువంటి సంబంధం లేదని హెరిటేజ్ సంస్థ పై తప్పుడు ప్రచారం నిర్వహించడం భావ్యం కాదన్నారు. నెయ్యి లేకుండా లడ్డు చేసింది గత వైసిపి ప్రభుత్వం అని, స్వయంగా ముఖ్యమంత్రి బాబాయ్ దీన్ని ఒప్పుకున్నారని, సంబంధంలేని ప్రెస్ మీట్ నిర్వహించి ప్రజల్లో ఇంకా పలుచన కావద్దని జగన్మోహన్ రెడ్డి లాంటి నాయకులు శాసనసభకు హాజరై ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. 11 నిమిషాల శాసనసభలో ఉండి ఎమ్మెల్యేలుగా ప్రభుత్వ నిధులను వినియోగించుకోవడం దుర్మార్గమని ప్రజలు చూస్తూ ఊరుకోరని చిట్టిబాబు అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి సర్కార్ పరిపాలనలో ప్రజలందరూ సంతృప్తి చెందుతున్నారని అన్నారు. ఏ ఎన్నికల జరిగినా టిడిపి ది విజయమని, 2029 లో కూడా టిడిపి కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని చిట్టిబాబు అన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో చేపల పెంపకం ద్వారా



**ఆమదాలవలస, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్** :గిరిజన ప్రాంతాల్లో చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ అన్నారు. జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ద్వారా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కొత్తూరు, భామిని మండలాల్లో గిరిజన మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ చెరువుల యాజమాన్యంలో చేప పిల్లల ఎంపిక, సరియిన సాంద్రతలో వేసుకోవడం చాలా కీలకమని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో ఉన్న నీటి వనరులను చేపల పెంపకానికి వినియోగించడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందడానికి వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం జిల్లా మత్స్య శాఖ అధికారి టి.సంతోష్ మాట్లాడుతూ మత్స్యశాఖ ద్వారా అమలవుతున్న పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేపల చెరువులను సందర్శించి తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సంస్థ ప్రతినిధులు, పాలకొండ మత్స్య అభివృద్ధి అధికారి వై. శ్రీదేవి, మత్స్య శాఖ అధికారులు, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## ఆమదాలవలస టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్



**ఆమదాలవలస, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం అందించేందుకు ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ తెలిపారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి తక్షణ పరిష్కారం కోసం అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా ప్రజా దర్బార్ లో దరఖాస్తుల సమర్పించాలని సూచించారు. ప్రతి వారం ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా వందలాది దరఖాస్తులు రావడంతో వాటి పరిష్కారానికి తగు చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కు 13 అర్జీలు



**శ్రీకాకుళం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:** దివ్యాంగుల అర్జీల పరిష్కారంలో జాప్యం జరగరాదని డి.ఆర్.డి.ఎ, పి.డి. కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ , డి.ఆర్.డి.ఎ, పి.డి. కిరణ్ కుమార్ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ,ఎ.డి. బి.శైలజ, ఆధ్వర్యంలో జరిగింది. ఈ గ్రీవెన్స్ లో 13 దరఖాస్తులు స్వీకరించారు. అందులో వికలాంగ పింఛన్లు మంజూరు కోరుతూ 8, దరఖాస్తులు, బ్యాటరీ వెయికల్స్ మంజూరు చేయాలని కోరుతూ 2 దరఖాస్తులు, సదరం సర్టిఫికెట్ కోరుతూ 1 దరఖాస్తు, ఉద్యోగ ఉపాధి కల్పించమని కోరుతూ 1 దరఖాస్తు మరియు పి .యం. కిసాన్ 1 దరఖాస్తు వచ్చినట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా డి ఆర్. డి. ఎ, పి .డి . కిరణ్ కుమార్, మాట్లాడుతూ దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి. ఆర్. డి. ఎ, పి. డి .కిరణ్ కుమార్, వికలాంగుల సంక్షేమ శాఖ ఎ.డి. బి.శైలజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరవేయాలి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సూచించారు. శ్రీకాకుళం నగరంలోని రామలక్ష్మణ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన యాక్సిస్ బ్యాంకు నూతన బ్రాంచ్‌ను గురువారం ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. నగరంలో బ్యాంకు శాఖలను విస్తరించడం ద్వారా ఖాతాదారులకు సేవలు మరింత వేగవంతంగా అందుతాయని హర్షం వ్యక్తం చేశారు. గతంలో హౌసింగ్ పథకం వంటి ప్రభుత్వ కార్యక్రమాల్లో యాక్సిస్ బ్యాంకు అందించిన సేవలను ఈ సందర్భంగా అధికారులు గుర్తుచేశారు.అనంతరం బ్యాంక్ క్లస్టర్ హెడ్ భరణి, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పటికే పాలకొండ రోడ్డులోని శాఖ ద్వారా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నామని, నూతన బ్రాంచ్‌తో ఖాతాదారులకు మరింత చేరువయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం శ్రీనివాస్, ఉద్యానవన శాఖ అధికారి రత్నాల ప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త అంధవరపు ప్రసాద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ యాళ్లగడ్డ గీతా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యం జి ఆర్



**కొత్తూరు ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్ ):**పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తో సహా మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు, పాల్గొన్నారు కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బివియస్ ప్రసాదరావు (రాంబాబు )కుమారుడు వెంకట ఆదిశేష సింధూష వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆస్వీర దించారు.మెట్టూరు బిట్ వన్ గ్రామానికి చెందిన గవర తిరుపతిరావు కుమారుని వివాహ మహోత్సవం పాల్గొని నూతన దంపతులను ఆ స్వీర దించారు.ఒంట్రుజోల గ్రామానికి చెందిన నిమ్మగడ్డ శంకరరావు కుమారుడు హర్షవర్ధన్ , మెట్టూరు బిట్ 3కు చెందిన చింతాడ రామస్వామీ కుమార్తె మధు త్రివేణి వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని వధూవరులను దీవించారు. ఆయన వెంట యల్ తులసీ వర ప్రసాదరావు, మండల పార్టీ అధ్యక్షులు మాధవరావు, మాతల గాంధీ, హిరమండలం మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు, గెడ్డవలస కమలాకర రావు, ఆగతముడి అరుణ్ కుమార్, అరుబోలు దశరథ రావు , కోయిలపు సంజీవరావు, సర్పంచ్ శ్రీనివాసరావు , ఎంపిపి సవర సావిత్రి , తదితరులు పాల్గొన్నారు యం పి హెచ్ దవలపర్స్ అధినేత సామాజిక వేత్త బామిడి రాజు, హిరమండలం మండలం దేశం నేత ఏళ్ల నాగేశ్వరరావు, బర్రె గోవిందరావు, సర్పంచ్ అదపాక శంకరరావు ఎమ్మెల్యే వెంటం ఉన్నారు.

# గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:** మండలంలోని కురుడు ఉన్నత పాఠశాలలో బాయాలజీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు దాసెట్టి ఉమాశంకర్ శుక్రవారం శ్రీకాకుళంలో గుండెపోటుతో మృతి చెందాడు. ప్రధానోపాధ్యాయుడు ఎం. క్రిష్ణారావు తెలిపిన వివరాలు ప్రకారం ఉమాశంకర్ ఉదయం తమ పిల్లలను పాఠశాలకు తీసుకువెళ్ళే క్రమంలో గుండెపోటు రావడంతో మృతి చెందారని తెలిపారు. మృతుడు గత కొన్ని సంవత్సరాలుగా శ్రీకాకుళంలో స్థిర పడ్డారని,ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారని అన్నారు. ఈ విషయం తెలిపేందుకు డిప్యూటీ డీఈవో, డీఈవో కార్యాలయాలకు వెళ్ళినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల శుక్రవారం శెలవు ప్రకటించామని ఆయన అన్నారు. సహచర ఉపాధ్యాయులు, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కొత్తమ్మతల్లి ఆలయ అభివృద్ధి నమూనా పరిశీలన



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:** స్థానికంగా కొలువైయున్న కొత్తమ్మతల్లి ఆలయానికి రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆద్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 5కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో దేవాదాయశాఖ సహాయ ఇంజనీర్ టి. చందన శుక్రవారం అభివృద్ధి పనులకు సంబందించిన నమూనాను తీసుకువచ్చి గ్రామ పెద్దల సమక్షంలో చర్చించారు. ఈ ఆలయ నిర్మాణాలను ఆగమన శాస్త్రం ప్రకారం జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మండల టిడిపి అద్యక్షుడు బోయిన రమేష్, ఆలయ ఈవో వాకచర్ల రాధాక్రిష్ణ, ఓకొత్తమ్మతల్లి ఆలయ పాలకమండలి అద్యక్షుడు కోరాడ గోవింద్, మాజీ మండల ఉపాధ్యాక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులో ప్రైవేట్ వైద్యసేవలు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:** పేదలకు అందుబాటులో ప్రైవేట్ వైద్యసేవలు అందాలని మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని సంతమట్టి దగ్గరలో శ్రీరామక్రిష్ణ హాస్పిటల్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదవాళ్లు వైద్యం చేయించుకొనే సొమత లేకపోవడం అందుకు ప్రైవేటు వైద్యులు కూడా కొంత ద్రాతుత్వాని చాటుకోవాలని వారు కోరారు. కోటబొమ్మాళిలోనే అన్ని సదుపాయాలతో ప్రారంభించబడిన ఆసుపత్రి అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శంగా ఉండాలని వారు కోరారు. ఈ సందర్భంగా వైద్యుడు డాక్టర్ ఎస్. అభిరామ్ ను వారు అభినందించారు. ఈ అవకాశాన్ని సంతబొమ్మాళి, కోటబొమ్మాళి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎసఅద్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, వైద్యులు కవిటి గోపాలక్రిష్ణ, హనుమంతు సతీస్, చీపుర్లపాడు, పెద్ద బమ్మిడి మాజీ సర్పంచ్‌లు గొండు లక్ష్మణరావు,సిమ్మ నారాయణరావు, టిడిపి పట్టణ పార్టీ అద్యక్షుడు కోరాడ పెద్దగోవింద, కల్లి నాగయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరికి వైద్యుని తల్లిదండ్రులు సనపల కరుణ్‌కుమార్, రవణమ్మలు దుస్సాలువతో సన్మానించారు.

# ఎవరెస్ట్ శిఖరానికి ఎక్కేందుకు ఎంపికైన జ్ఞాన సాయి



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 20. మేజర్ న్యూస్:**మెలియాపుట్టి భవిత కేంద్రంలో 9వ తరగతి చదువుతున్న వి.జ్ఞాన సాయి ఎవరెస్ట్ శిఖరానికి ఎక్కేందుకు ఎంపికయ్యారు. శుక్రవారం మెలియాపుట్టి ఎంఆర్సి కార్యాలయంలో జ్ఞాన సాయికి ఎంఈఓ లు ఎస్ .దేవేంద్రరావు ,ఎం .పద్మనాభరావులు అభినందనలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ మెలియాపుట్టి భవిత కేంద్రానికి చెందిన జ్ఞాన సాయి ఇటీవల గండికోట లో అడ్వెంచర్స్ స్పోర్ట్స్ అకాడమీ లో జరిగిన శిక్షణ లో ఉన్నత ప్రతిభ కనబరిచి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ లడక్ శిక్షణ కు ఎంపిక అవడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భవితా కేంద్రం ఉపాధ్యాయులు ఝూన్సీ రాణి, శివకుమార్ ,తదితర సీఆర్పీలు పాల్గొన్నారు.

# మనల్ని మనం ఉద్ధరించుకోవాలి



**మెలియాపుట్టి. ఫిబ్రవరి. 20. మేజర్ న్యూస్:**మెలియాపుట్టి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అనుసరిస్తూ ప్రతి రోజుని ప్రారంభించాలని పలువురు బ్రహ్మకుమారీలు తెలియజేశారు. శుక్రవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో సాంబమూర్తి అన్నయ్య ఇంటివద్ద శివా జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సుధాకర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనకు తలంచి ధర్మం న్యాయం సత్యం వైపు నడుస్తూ అధర్మాన్ని పారదోలాలని అన్నారు. విశ్వం మొత్తంలో భగవంతుని ఆశీర్వాదం అందుకునే వారికి కష్టసుఖాలు తొలగుతాయని తెలియజేశారు. కలశాలకు ర్యాలీ నిర్వహించి ఓంశాంతి జండా ఆవిష్కరణ చేశారు కార్యక్రమంలో పలువురు బ్రహ్మకుమారీలు, భక్తులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన శ్రీకాంత్



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 20. మేజర్ న్యూస్:**మెళియాపుట్టి మండలంలోని చాపర గ్రామములో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురుని రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పరామర్శించారు. చాపర గ్రామములో జ్ఞానం వాసు ,మాన్యం దండాసి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని మామిడి శ్రీకాంత్ తెలుసుకొని శుక్రవారం వారి ఇళ్లకు వెళ్లి కుటుంబాలను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు.జలక లింగుపురం గ్రామానికి చెందిన నడిమింటి శ్రీరాములు అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఆయనను స్వయంగా కలుసుకుని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందిస్తామని, ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి పాడి అప్పారావు, ఎంపీటీసీ ప్రతినిధి ఉల్లాన ఋషి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ గండేటి చిన్న, నక్క వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**హుకుంపేట. ఫిబ్రవరి 20.(సూర్య మేజర్ న్యూస్):** అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఆధ్వర్యంలో పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నరని, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఎప్పటికప్పుడు పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అదే విధంగా గ్రామాల్లో కూడా సదస్సులు నిర్వహిస్తున్నారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చుట్టూ ఉన్న వారిని విద్యార్థులు జాగృతం చేయాలని, మొబైల్ ఫోన్ ద్వారానే 90శాతానికి పైగా సైబర్ నేరాలు జరుగుతున్న నేపథ్యంలో అనుమానం ఉంటే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చునని పోలీస్ అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా గంజాయి జోలికి వెళ్లి విద్యార్థులు గాని యువత తమ బంగారు భవిష్యత్ పాడుచేసుకోవద్దని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పీఎం జన్మన్ గృహ బిల్లులు చెల్లించాలని వినతి



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:-** పిఎం జన్మన్ 2.0 సర్వే చేసిన గృహ లబ్దిదారులకు బకాయిలు చెల్లించాలని పాడేరు స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు శుక్రవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో పి వి టి జి గిరిజనులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని సాగర పంచాయతీ బలియగుడ పివిటిజిగ్రామంలో 2.0 సర్వేలో 9మంది పిఎం జన్మన్ గృహ లబ్దిదారులకు బేస్ మెంట్ తో పాటు వివిధ దశల్లో గృహ లు నిర్మించుకుని ఉన్నారన్నారు.బిల్లులు సకాలంలో అందకపోవడంతో నిర్మాణ దశలో ఆగిపోయ్యాయనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు బి శ్రీను,రాధ, జినో, గిరిజన సంఘం నాయకులుపి డొంబు, కె విదాసు,పి,మోహన్ దాస్,కె సద్దు పాల్గొన్నారు.

# గురుకులం బాలికలకు పోక్సో చట్టంపై అవగాహన



**నక్కపల్లి:**నక్కపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకులంలో పోక్సో చట్టంపై నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. శుక్రవారం గురుకులంలో డి.ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాడ్ టచ్, గుడ్ టచ్పై అవగాహన కల్పించారు. బాలికలను లైంగికంగా ఎవరైనా వేధింపులకు గురి చేస్తే పోక్సో చట్టం గురించి వివరించారు. విద్యార్థినులకు ఏమైనా ఇబ్బందులు కలిగితే టీచర్లను, తల్లిదండ్రులను, పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ మురళి, ఎస్సై అంజుమా,గురుకులం టీచర్లు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల కట్టడికి అవగాహన సదస్సులు

**అరకులోయ,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :**ఏజెన్సీలో బాల్య వివాహాలను అరికట్టేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం(ఐ సి డి ఎస్) అరకులోయ ప్రాజెక్టు అధికారిణి చెల్లు.లక్ష్మీ లావణ్య తెలిపారు.స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ఆమె విలేకరులతో శు క్రవారం మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల సంభవిస్తున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.బాల్య వివాహాల కారణంగా జరుగుతున్న నష్టాలు భవిష్యత్తులో సంభవించకుండా ఉండేందుకు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆమె చెప్పారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఇటువంటి వివాహాల వల్ల మేనరికం సంబంధాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయని అన్ని వర్గాల ప్రజలకు వివరిస్తున్నామన్నారు.బాల్య వివాహాల వల్ల నష్టాలు జరుగుతున్నాయన్న అంశాన్ని క్షుణంగా వివరిస్తూ అవగాహన కల్పించడంతోపాటు చైతన్య పరుస్తున్నట్టు ఆమె తెలిపారు.ఇప్పటివరకు వివిధ వృత్తుల్లో ఉన్న వారికి బాల్య వివాహాలపై అవగాహన కల్పించడం జరిగిందని,ఇక నుంచి గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి బాల్య వివాహాల కట్టడిపై వివరిస్తామన్నారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు చేపట్టిన అవగాహన సదస్సులు వచ్చే నెల 8వ తేదీ ఆదివారంతో ముగుస్తాయని ఆయన తెలిపారు.తమ ప్రాజెక్టు పరిధిలో ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన (పీఎం ఎంఎంవివై) కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తొమ్మిది మినీ అంగన్వాడి కేంద్రాలను ప్రధాన అంగన్వాడి కేంద్రాలుగా తీర్చిదిద్దినట్టు ఆమె చెప్పారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు మెమోలు జారీ చేశామన్నారు. సమయపాలన పాటించని అంగన్వాడి కార్యకర్తలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.ప్రాజెక్టులో ఏడుగురు సూపర్వైజర్లు ఉండాల్సి ఉండగా,కేవలం ముగ్గురు సూపర్వైజర్లు మాత్రమే ఉన్నారని వారిచే ఎప్పటికప్పుడు అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయిస్తున్నామన్నారు. సిబ్బంది కొరత వల్ల పని భారం పెరిగినప్పటికీ అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణలో మాత్రం వెనుకడుగు వేయడం లేదని ఆమె తెలిపారు.ప్రాజెక్టు పరిధిలో 125 ప్రధాన అంగన్వాడి కేంద్రాలు,39 మినీ అంగన్వాడి కేంద్రాలు, నాలుగు ప్రధానమంత్రి జన్మన్ అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నట్టు ఆమె వివరించారు.అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా,అంగన్వాడీ కార్యకర్తలు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించేలా తగు చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నట్టు అరకులోయ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి చెల్లు.లక్ష్మీ లావణ్య తెలిపారు.విలేకరుల సమావేశంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు కె.లక్ష్మి, రామకృష్ణమ్మ,కార్యాలయ సిబ్బంది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం




అరకులోయ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పిఎం ఉష 30 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం ఘనంగా శుక్రవారం ముగిసింది.చీఫ్ ఇన్స్ట్రక్టర్,ఎగ్జామినర్ కరాటే ట్రైనర్ బాకూరు.పాండురాజు గారి ఆధ్వర్యంలో 30 రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ముగింపు పలికారు.ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి మారుతున్న కాలానుగుణంగా అమ్మాయిలు ఇంటి వారికి పరిమితం కాకుండా బయటకొచ్చి కూడా పని చేయాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు కూడా సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకొని ఉండాలని సూచించారు.స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు మాట్లాడుతూ పి ఎం ఉష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం ద్వారా పిల్లల్లో ఆత్మ రక్షణ మీద ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.భరత్ కుమార్ నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.శశి కుమార్,ఎన్ ఎస్ ఎస్ పి ఓ కె.బాలరాజు,డాక్టర్ కె.స్వర్ణలత,కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎల్.జ్యోతి, కోఆర్డినేటర్ సిహెచ్.రక్షిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్ర ఆధునికీకరణకు

### పనులు ప్రారంభించిన జడ్పిటిసి దొండా రాంబాబు



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :–** మండలంలో మంగళాపురం అంగన్వాడి కేంద్ర అధ్వానంగా ఉందని. సరైన సదుపాయాలు లేక అంగన్వాడి కేంద్రానికి వస్తున్న వారు చాలా ఇబ్బంది పడుతున్నారని స్థానిక సర్పంచు కంటే సురేఖ వెంకట్ మరియు స్థానిక వైసిపి నాయకులు గమనించి వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి, చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ గుడివాడ అమర్నాథ్ కు వినిపించుకున్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ సానుకూలంగా స్పందించి స్థానిక జడ్పిటిసి దొండా రాంబాబు ద్వారా రూ.7.50 లక్షలు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేశారు. దీనికి సంబంధించిన పనులు ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొండా రాంబాబు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడి భవనానికి ప్లాస్టింగ్స్, టైల్స్, టాయిలెట్స్, బోరు, మోటారు పంపు తదితర వంటివి ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. అనంతరం స్థానిక సర్పంచ్ మరియు వైసిపి నాయకులు జడ్పిటిసి దొండా రాంబాబును సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంటే సురేఖ వెంకట్, మరియు స్థానిక వైసీపీ నాయకులు, అంగన్వాడి టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## రాంకీ కమర్షియల్ హబ్ లో ప్రారంభమైన అనిటికల్ సొల్యూషన్స్ ల్యాబ్



**పరవాడ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:** జెన్ ఫార్మాసిటీ రాంకీ కమర్షియల్ హబ్ లో రిసెప్స్ లిమిటెడ్ రామ్ కి గ్రూప్ ఆఫ్ కంపెనీకి చెందిన అడ్వాన్స్ అనిటికల్ సొల్యూషన్స్ ల్యాబ్ శు క్రవారం రాత్రి ప్రారంభమైంది. విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా"పిపీ లాల్ కృష్ణ,జేఎన్పిసి బల్క్ డ్రగ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ ఏపీ రామేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాశరావు, ఎమ్మెస్ఆర్మ్ సెక్రెటరీ జెట్టి సుబ్బారావు, ఏపీపీసీబీ జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శంకర్ నాయక్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా నూతనంగా ఏర్పాటుచేసిన అడ్వాన్సుడ్ అనిటికల్ సొల్యూషన్స్ ల్యాబ్ ను బల్క్ డ్రగ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఫార్మా ప్రతినిధులు మాట్లాడుతూ స్థానికంగా అడ్వాన్సుడ్ అనిటికల్ సొల్యూషన్స్ ల్యాబ్ ప్రారంభం కావటం శుభ పరిణామం అని , ఈ ప్రయోగశాల ఫార్మా పరిశ్రమలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండనుందని అన్నారు. గతంలో ఫార్మా పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు తమ ఉత్పత్తుల నాణ్యతం తెలుసుకోవడానికి నమూనాలను హైదరాబాద్ పూణే ముంబై వంటి ప్రాంతాలకు పంపించేవారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు స్థానికంగానే ల్యాబ్ ఉండటం వలన ఫార్మా కంపెనీలకు సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందని పేర్కొన్నారు. స్థానిక ఫార్మా పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు అడ్వాన్సుడ్ అనటికల్ సొల్యూషన్స్ ల్యాబ్ ఏర్పాటుచేసిన రామ్కీ గ్రూప్ ఆఫ్ కంపెనీ యాజమాన్యానికి ఈ సందర్భంగా ఫార్మా ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో బయోలాజికల్ ల్యాబ్ ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. విశాఖ ఫార్మాసిటీ ఎండి డా"పీపీ లాల్ కృష్ణ మాట్లాడుతూ అడ్వాన్సుడ్ అనటికల్ ల్యాబ్ స్థానికంగా ఏర్పాటు చేయడం వలన నక్కపల్లి ,అచ్చుతాపురం , పైడి భీమవరం, జేఎన్టీసీలో ఉండే అన్ని ఫార్మా పరిశ్రమలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అందరికీ అందుబాటు ధరలోనే నమూనాల పరిశీలన ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఫార్మా పరిశ్రమ ప్రయత్నాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందరు సహకారంతోనే ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సహకరించిన ఫార్మా పారిశ్రామికవేత్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ల్యాబ్ పనిచేసే విధానాన్ని ఫార్మా ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ రావు భక్షి, లైజనింగ్ డీజీఎం రాఘవరెడ్డి, ఆపరేషన్స్ జిఎం మాధవ్, లైజనింగ్ ఆఫీసర్ ఎర్రయ్య, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డా"శ్రీకాంత్, వివిధ ఫార్మా పరిశ్రమకు చెందిన ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలిసు అధికారుల కు సన్మానశీ




**నక్కపల్లి:**రాజయ్యపేట నూకతాత జాతర లో భక్తులు సముద్రపు స్నానం లో జాగ్రత్తలు తీసుకోవడం, పండగలో ఎటువంటి అల్లర్లు సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలుకు పండగ ప్రశాంతంగా జరిగిందని గ్రామస్తులు తెలిపారు. పండగ ప్రశాంతంగా జరగడం లో పోలిసు వారి కృషి అభినందనీయమన్నారు.నర్సీపట్నం డి.యస్.పి శ్రీనివాస్, నక్కపల్లి మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి గా సబ్ ఇన్స్పెక్టర్ సన్నీ బాబు, మహిళా ఎస్సై అంజుమ్, కానిస్టేబుల్ బంగారి లకు దుస్సాలువాలుతో సత్కా రించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు గ్రామ పూజారి పిక్కి దేముడు,యూనిట్ ఇంచార్జ వాసుపల్లి శివాజీ, మాజీ వైస్ ప్రెసిడెంట్ సిరిపల్లి అప్పలరాజు, చోడిపల్లి అప్పలరాజు,యజ్జల లోవరాజు, పిక్కి కాశి, తండేల అప్పలరాజు, పిక్కి వీర్రాబాబు,తదితరులు పాల్గొన్నారు

## సింహాచల నరసింహస్వామిని

### దర్శించుకున్న డీఆర్డీఓ చీఫ్ డాక్టర్ సమీర్ కామత్, దంపతులు



**సింహాచలం, మేజర్ న్యూస్:**భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సమీర్ వి. కామత్ గురువారం సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన డాక్టర్ కామత్, దంపతులు లకు ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షణాధికారి ఏ .త్రిమూర్తులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి దివ్య దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేశారు.దర్శనం అనంతరం ఆలయ మర్యాదల ప్రకారం డాక్టర్ సమీర్ కామత్, దంపతులను శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని మరియు ప్రసాదాలను వారికి అందజేశారు.